# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :ఆదివారం18 మే 2025

DIGITAL EDITION


## మహిళా సాధికారతే మా లక్ష్యం:



ప్రజా గొంతుక డెస్క్ దేశానికి మహిళలే ఆదర్శమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ జేఆర్‌సీ కన్వెన్షన్‌లో వీహబ్ ఉమెన్ యాక్సిరేషన్ కార్యక్రమాన్ని రేవంత్ ప్రారంభించారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రేవంత్ అన్నారు. ప్రపంచానికి మహిళా శక్తి ఎలా ఉంటుందో అన్న రుచిని ఇందిరా గాంధీ చూపారని వ్యాఖ్యానించారు. పాకిస్థాన్‌తో యుద్ధమప్పుడు ఇందిరా గాంధీ.. దేశాన్ని ముందుండి గెలిపించారని చెప్పారు. "ఇండియా చైనా యుద్ధం జరిగినపుడు, 1971 లో పాకిస్థాన్ తో యుద్ధం జరిగినపుడు ఇందిరమ్మ మహిళా శక్తిని ప్రపంచానికి చాటారు. దేశాన్ని గెలిపించిన శక్తి మహిళా శక్తి . మహిళా శక్తిని కాంగ్రెస్ ఎప్పుడూ తక్కువ అంచనా వేయలేదు. దేశానికి మహిళలు ఆదర్శం%ౌ% మహిళా శక్తి దేశానికి అండ అని నిరూపించినా ఘనత కాంగ్రెస్‌ది" అని చెప్పారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్

ప్రజా గొంతుక డెస్క్ నకిలీ విత్తనాలు అమ్ముతూ రైతులను మోసం చేసే కంపెనీలు, వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం రేవంత్రెడ్డి ఆదేశించారు. నిందితులు ఎంతటివారైనా ఉపేక్షించవద్దని, పీడీ యాక్ట్ నమోదు చేయాలని చెప్పారు. శుక్రవారం సెక్రటేరియెట్‌లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి వానాకాలం పంటల సాగుపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వానాకాలం పంటల సాగుకు సన్నద్ధంగా ఉండాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశించారు.ఎవరినీ ఉపేక్షించకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి. నకిలీ దందా చేసే వ్యాపారులపై పీడీ యాక్ట్ కేసులు పెట్టాలి' అని ఆదేశించారు. విత్తనాలు, ఎరువులకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో మాట్లాడాలని సీఎస్ రామకృష్ణారావును సీఎం ఆదేశించారు.





## ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు

ప్రజా గొంతుక డెస్క్ ఏపీలో మహిళలకు గుడ్ న్యూస్ చెప్పారు. ఏపీలో ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు అమలులోకి రానున్నట్లు పేర్కొన్నారు. ఏపీలో ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కలిపిస్తున్నట్టు తెలిపారు సీఎం చంద్రబాబు నాయుడు.కర్నూలులో నిర్వహించిన స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు. ఏపీలో ఫ్రీ బస్సు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చింది కూటమి ప్రభుత్వం. అయితే అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా కూడా%ౌ% ఏపీలో ఫ్రీ బస్సు పథకాన్ని మాత్రం అమలు చేయలేక పోయింది ప్రభుత్వం. దీనిపై అనేక విమర్శలు కూడా వచ్చాయి. అయితే ఈ నేపథ్యంలోనే తాజాగా సీఎం చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. ఆగస్టు 15వ తేదీ నుంచి ఫ్రీ బస్సు పథకాన్ని అమలు చేయబోతున్నట్లు వివరించారు. దీనిపై త్వరలోనే విధివిధానాలు రాబోతున్నాయి.



## దేశానికి ఆదర్శంగా భూభారతి

ప్రజా గొంతుక డెస్క్ భారతి చట్టంలో ప్రభుత్వ స్వార్థం ఎంత మాత్రం లేదని.. రైతుల శ్రేయస్సు కోసమే తీసుకువచ్చారని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మినిస్టర్ గా నేను మా స్వార్థం కోసం ఈ చట్టాన్ని చేయలేదు 18 రాష్ట్రాల్లో ఉన్న రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి అందులో ఉన్న ముఖ్యమైన అంశాలను తీసుకుని వేలాదిమంది అభిప్రాయాలను తీసుకొని మీరు నచ్చిన, మెచ్చిన చట్టమే భూ భారతి చట్టం అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఆనాడు ధరణి చట్టాన్ని తీసుకు వచ్చారు కానీ సమస్యలు వస్తే దాన్ని పరిష్కరించే మార్గం చూప లేదన్నారు దానికి కారణంగా భూములున్న ఆసాములు ఇబ్బంది పడ్డారని తెలిపారు.

## భవిష్యవాణి కి డబుల్ బెడ్‌రూం ఇల్లు

ప్రజా గొంతుక డెస్క్ సికింద్రాబాద్ ఉజ్జయిని మహాంకాళి ఆలయంలో రంగం భవిష్యవాణి వినిపించే అరుపుల స్వర్ణలతకు రేవంత్ సర్కార్ తీపి కబురు చెప్పింది. ఆమెకు డబుల్ బెడ్ రూం ఇల్లును మంజూరు చేసింది.మేరకు మంత్రి పొన్నం ప్రభాకర్, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మీ డబుల్ బెడ్ రూం ఇంటి పట్టాను అందజేశారు. ఆమె కోరుకున్న మారేడుపల్లి ప్రాంతంలోనే డబుల్ బెడ్ రూం ఇల్లును ప్రభుత్వం కేటాయించింది. ప్రస్తుతం సికింద్రాబాద్ సమీపంలోని తుకారాంగేట్ ఇరుకు గల్లీలో ఒక చిన్న ఇంట్లో అద్దెకు ఉంటున్న ఆమె.. డబుల్ బెడ్ రూం ఇంటి కోసం పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించుకుంది. ఎట్టకేలకు సర్కార్ ఆమెకు డబుల్ బెడ్ రూం ఇంటిని కేటాయించి పత్రాలు అందజేశారు.



# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కోసం...

–ఉపాధ్యాయులు తమ బోధనను నూతన సాంకేతికతతో నవీకరించుకోవాలని, జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఉపాధ్యాయులకు తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 17 (ప్రజా గొంతుక ):



శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాలలో విద్యా శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన 5 రోజుల జిల్లా స్థాయి సామర్థ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమం -2025 లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజాభి వృద్ధికి ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, ఉపాధ్యాయులు నిత్య విద్యార్థిగా తనను తాను అభివృద్ధి చేసుకుంటూ బోధన చేస్తేనే విద్యా ర్థుల్లో గుణాత్మకమైన మార్పు సా ధ్యమవుతుందని అన్నారు. సా మర్థ్యాల పెంపుకు ప్రభుత్వం నిర్వహిస్తున్నశిక్షణలనుఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని, వాటిని పాఠశాల స్థాయికి తీసుకెళ్లి విద్యార్థుల్లో ఆశించిన మార్పుల సాధనకు కృషి చేయాలని సూచిం చారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ ( ఎఫ్ ఎల్ ఎన్) బోధించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ( ఎ 1)ని ఉపయోగిం చడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులలో నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఈ తరహా ఎ 1ఆధారితపద్ధతులనుప్రభావవంతంగా వినియోగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు నిరంతరం విద్యార్థులతో సంభాషించి వారి బలహీనతలను గమనించి, అవసరమైన మార్గదర్శనం అందిస్తూ వారి విద్యాభివృద్ధికి సహాయం చేయాలన్నారు. విద్యార్థుల ఆంగ్ల భాషా నైపుణ్యాలు, సంభాషణ సామర్థ్యాలను మెరుగుపర్చడంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. పదవ తరగతి ఫలితాల్లో జోగులాంబ గద్వాల జిల్లా 91.74 ఉత్తీర్ణత శాతం సాధించి రాష్ట్రంలో 26వ స్థానాన్ని దక్కించుకుందని తెలిపారు. గత సంవత్సరం 81.38%తో 32వ స్థానంలో ఉన్న జిల్లా,ఈ ఏడాది 10.36 శాతం అభివృద్ధితో 26వ స్థానానికి చేరడం గర్వకారణమని తెలిపారు. ఈ విజయంలో పాత్రవహించిన ఉపాధ్యాయులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాల కోసం కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.అనంతరం కలెక్టర్ సెల్ఫీ స్టాండ్ వద్దకు వెళ్లి ఉపాధ్యాయులతో కలిసి సెల్ఫీ తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి అబ్దుల్ గని, ప్రధానోపాధ్యాయులు వెంకట్ నర్సయ్య,కో ఆర్డినేటర్ ఎస్తర్ రాణి,స్కూల్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బకు పాకిస్తాన్ ఆర్మీ హెడ్ క్వార్టర్ మారిపోయింది !.


ప్రజా గొంతుక డెస్క్( మే 17 ):



పాకిస్తాన్ కు పీడకలలు వస్తున్నాయి. తమ ఆర్మీ బేస్‌లపై భారత్ విసిరిన బ్రహ్మోస్ మిస్సైల్స్ దాడి చేస్తున్నట్లుగా ఉలిక్కి పడుతున్నారు. ఇప్పటికే ధ్వంసం అయిన పదకొండు ఎయిర్ బేస్‌లను బాగు చేయించుకోవడానికి అప్పులు ఎక్కడ తెచ్చుకోవాలో తెలియక తంటాలు పడుతున్నారు. మిగిలిన ఆర్మీ ఇన్ ఫ్రా కూడా దెబ్బతింటే మొదటికే మోసం వస్తుంది. తాలిబన్లు, బలూచిస్తాన్లు కూడా వదిలి పెట్టరు. అందుకే పాకిస్తాన్ ఆర్మీ కీలక నిర్ణయం తీసుకుంది.పాకిస్తాన్ తమ ఆర్మీ హెడ్ క్వార్టర్ ను రావుల్పిండి నుంచి ఇస్లామాబాద్ కు మార్చేసుకుంది. రావుల్పిండి భారత్ మిస్సైళ్లకు చాలా అనువుగా ఉంది. అందుకే ఆపరేషన్ సిందూర్ లో భాగంగా అక్కడా మిస్సైళ్లు పడ్డాయి. అక్కడి నుంచి డ్రోన్లను భారత్ పైకి పంపేందుకు ఆదేశాలు ఇస్తున్న ఆర్మీ చీఫ్ మునీరా..దెబ్బకు బంకర్ లోకి పారిపోయాడు. మూడు రోజుల పాటు బయటకు రాలేదు.ఇస్లామాబాద్ అయితే..కాస్త సేఫ్ గా ఉంటుందని పాక్ ప్రభుత్వం, ఆర్మీ ఓ అభిప్రాయానికి వచ్చింది. అక్కడి ఎయిర్ బేస్ కాస్త బెటర్ గా ఉంది. అందుకే రావుల్పిండి నుంచి అన్నీ ఖాళీ చేసుకుని మెల్లగా ఇస్లామాబాద్ కు పోతున్నారని అంతర్జాతీయ మీడియా ప్రకటిస్తోంది.

## మాజీ మంత్రి హరీష్ రావు కు గురుపీఠం ప్రారంభోతవ ఆహ్వాన పత్రిక అందజేత.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మే 17:



శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ తన్నీరు హరీష్ రావు మాజీ మంత్రివర్యులను వారి నివాసంలో నర్సాపూర్ నియోజకవర్గ శాసనసభ్యురలు సునీతా లక్ష్మారెడ్డి , మాజీ అటవి శాఖ చైర్మన్ ఒంటేరు ప్రతాపరెడ్డి తో కలసి శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ శ్రీ జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ , ట్రస్టు సభ్యులు బారాస శివంపేట మండల అధ్యక్షులు రాజా రమణ గౌడ్,జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ ,గొర్రె వెంకట్ రెడ్డి,మాజీ ఆత్మ కమిటీ కమిటీ చైర్మన్, రమాకాంత్ రెడ్డి మాజీ ఉపాధ్యక్షులు జూన్ 5వ తారీఖు రోజు జరిగే శ్రీ దత్తాత్రేయ మహా స్వామి మరియు శ్రీ షిరిడి సాయిబాబా ప్రాణ ప్రతిష్ట పూజ ఆహ్వాన పత్రికను అందజేసి ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి రావాల్సిందిగా గౌరవనీయులు శ్రీ హరీష్ రావుని ఆహ్వానించడం అయినది. శ్రీ హరీష్ రావు స్పందిస్తు తప్పకుండా వస్తామని చెప్పారు.

## మిషన్ భగీరథ నీరు వల్ల ప్రజలకు చర్మ రుగ్మతలు..

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధిమే 17 ( ప్రజా దర్బార్) :



జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గం లోని అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో మిషన్ భగీరథ నీరు గత కొన్ని నెలల నుంచి దుమ్ము, దూళి , పాకర లతో కలుషితమైన నీరు రావడంతో సరైన పద్ధతిలో, సరైన సమయంలో త్రాగునీరును ఫిల్టర్ చేయకపోవడం వల్ల మిషన్ భగీరథ నీరును ప్రజలు త్రాగటం, కలుషి తమైన నీటితో స్నానాలు చేయడం వల్ల అయిజమున్సిపాలిటీకేంద్రంలో చిన్న పెద్దఅనే తేడా లేకుండా ప్రజలందరికీ శరీరం మొత్తం స్కిన్ ఎలర్జీ దద్దుర్లు, దురద, తద్వారా జ్వరం తో కూడిన వ్యాధులు అనేక ఆరోగ్య సమస్యలు రావడంతో చిన్నారులతో సహా పెద్దలు కూడా ఆసుపత్రి పాలయ్యే దుస్థితి నెలకొంది అని పుర ప్రజలు వాపోయారు.కావున సంబంధిత అధికారులు స్పందించి ఇట్టి సమ స్యను త్వరితగతిన పరిష్కరిం చాలని అయిజ మున్సిపాలిటీ ప్రజలు కోరుతున్నారు.

## వివాహ వేడుకకు హజరైన.

అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు.
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 17 (ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం ఉండవెల్లి మండలం పుల్లూరు గ్రామానికి చెందిన చిన్న బుడ్డన్న గారి కుమారుడు (శివకుమార్ వెడ్స్ పద్మావతి )ల వివాహ వేడుకకు శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయం నందు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సత్యనారాయణ వ్రతం పూజకు హాజరైన...

– జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ...
– మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్...
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 17 (ప్రజా గొంతుక ):



గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం సద్దాలోనిపల్లి గోపాల్ స్వగృహంలో నిర్వహించిన సత్యనారాయణ వ్రతం పూజ కార్యక్రమంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ,మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్... హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు...వీరి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, డిటిడిసి నర్సింహులు, పాతపాలెం ఆనంద్ గౌడ్, పటేల్ శ్రీనివాసులు, తాటికుంట రాంచంద్రారెడ్డి,ఎల్కూర్ తిమ్మప్ప, రాజారెడ్డి, లవన్న,గుడ్డెందొడ్డి నర్సింహులు,అయ్యప్ప,రాముడు,జంగం శేఖరయ్య,సురేష్లు తదితరులు ఉన్నారు.

## క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్ల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ మే 17/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

జూలూరుపాడు ట్రీట్మెంట్ యూనిట్ పరిధిలోని కొత్తగూడెం మున్సిపాలిటీ రామవరం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ఫార్మాస్యూటికల్ సంస్థ గ్రాన్యూల్స్ ఇండియా ఈ కిట్లను అందించింది. ఒక్కొక్క రోగికి ఆరు పోషకాహార కిట్లను మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాము మరియు స్టాఫ్ నర్స్ శంకరమ్మ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాము మాట్లాడుతూ, క్షయ వ్యాధిగ్రస్తులకు సరైన పోషకాహారం ఎంతో ముఖ్యమని అన్నారు. గ్రాన్యూల్స్ ఇండియా అందించిన ఈ సహాయం రోగులు త్వరగా కోలుకోవడానికి దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. టీబీ కోఆర్డినేటర్ రఫాయల్ మరియు వి. శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను అందించడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. గ్రాన్యూల్స్ ఇండియా మరియు ఆరోగ్య సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలిపారు.





## వడదెబ్బ నుండి ప్రజలు రక్షించుకోవాలి...

ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని సూచించిన సారథి ప్రభుత్వ కళాకారులు,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 17 (ప్రజా గొంతుక ):

ప్రస్తుత మండే ఎండాకాలంలో ప్రజలందరూ వడదెబ్బ భారి నుండి కాపాడుకొని వేసవిలో జాగ్రత్తలు తీసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి ప్రభుత్వ ఉద్యోగులు పాటల రూపంలో డప్పు కొడుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. రాష్ట్ర చైర్మన్ వెన్నెల గద్దర్, జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ కుమార్ ఆదేశాలతో డిపిఆర్ఓ ఆరీఫుద్దీన్ సౌజన్యంతో సాంస్కృతిక సారథి జిల్లా ప్రభుత్వ కళాకారుల అధ్యక్షులు మొహమ్మద్ రాహుల్ నేతృత్వంలో శనివారం మల్దకల్ మండలం అడవిరావల్ చెర్వు గ్రామంలో ప్రజలుకళాకారులురమాదేవి.కేశవులు.భూపతి.హజరత్.స్వామి.కవిత.కృష్ణ.ప్రజలకు ఎండల నుండి కాపాడుకోవడానికి తగు జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు.

## బస్టాండ్ లో శానిటరీ నాప్కిన్ వెండింగ్ మిషన్లు ఏర్పాటు!...

ప్రజా గొంతుక డెస్క్(17 మే):

తెలంగాణ రాష్ట్రంలోనే తొలిసారిగా ఆర్టీసీ బస్టాండ్‌లు, బస్ డిపోల్లో శానిటరీ నాప్కిన్ వెండింగ్ మిషన్లు ఏర్పాటు చేయనున్నట్టు మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ తెలిపారు. పైలట్ ప్రాజెక్టులో భాగంగా సహేలీ స్వచ్ఛంద సంస్థ సహకారంతో తొలుత ములుగు, హనుమకొండ బస్టాండ్‌లో ఈ మిషన్లను ప్రారంభించనున్నట్టు పేర్కొన్నారు.ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోలకు విస్తరిస్తామ ని తెలిపారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను శు క్రవారం ఆవిష్కరించి మాట్లాడారు. దేశంలోనే ఆర్టీసీ బస్టాండ్‌లో తొలి సారిగా శానిటరీ నాపిన్ వెండింగ్ మిషన్లను అందుబా టులోకి తెస్తున్న రాష్ట్రంగా తెలంగాణ నిలువబోతున్నదని చెప్పారు. సహేలీ సంస్థ వ్యవస్థాపకు రాలు కొమ్ము అనుపమకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.



# మృతుల కుటుంబానికి బీఆర్ఎస్ నాయకుల ఆర్థిక సహాయం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,మే 17:




మెదక్ జిల్లా. శివంపేట మండలం దొంతి గ్రామంలో ఐదు రోజుల క్రితం మన గ్రామంలో వడ్డే శేఖర్ చిన్న వయసులో అకస్మాత్తుగా అనారోగ్యంతో మరణించారు వారి ఆత్మ శాంతించాలని మన బీఆర్ఎస్ పార్టీ తరపున ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాము . మండల మాజీ జెడ్పీటీసి పబ్బ మహేష్ గుప్తా తాజా మాజీ జెడ్పీటీసి 5000 వేల రూపాయలు వారికి పంపించడం జరిగింది. శనివారం రోజున మన మహిళా బీఆర్ఎస్ పార్టీ దొంతి గ్రామ ప్రెసిడెంట్ సోమ గారి అనిత, వడ్డే శేఖర్ గారి దశదిన కార్యక్రమానికి ఉపయోగపడే విధంగా 50 కేజీల పాత సోనామసూరి బియ్యం పండించినవి వారికి ఇవ్వడం జరిగింది .వారికి దొంతి గ్రామ బిఆర్ఎస్ పార్టీ తరపున మనస్పూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ దొంతి గ్రామ మహిళా అధ్యక్షురాలు సోమగారి అనిత, మాజీ ఎంపీటీసీ కోదాస్ కుమార్, గ్రామ బిఆర్ఎస్ ప్రెసిడెంట్ శ్రీ చిగుల్లపల్లి శ్రీనివాస్ గుప్త ,బొడ్డు సుధాకర్ , గంగం నరేందర్ ,కొత్త శ్రీను , రాచ మల్ల మహేష్,దుండిగళ్ళ బిక్షపతి , మంగలి శ్రీనివాస్ ,తుడుము రాములు ,చాకలి దశరథ , వరిగే కాంతం,బేగరి ముత్యాలు , గుఱ్రం శ్రీకాంత్ రెడ్డి , కోదాస్ నరసింహులు,పిట్ల కృష్ణ పాల్గొనడం జరిగింది.సోమ గారి అనిత మాదిరిగానే గ్రామంలో ప్రతి ఒక్కరూ బీద కుటుంబాలకు ఆదుకోవాలని గ్రామ బీఆర్ఎస్ పార్టీ తరపున కోరుకోవడం జరుగుతుంది.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రోడ్డు ప్రమాదం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



బైక్ చెట్టును ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందు మండలం ,పరిధిలోని అశోక్ నగర్ సమీపంలో శనివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా దూసుకువస్తున్న మోటార్ సైకిల్ అదుపు తప్పి రోడ్డుపక్కన ఉన్న చెట్టును ఢీకొట్టింది. ఈ ఘటనలో ఒక్కరు అక్కడికక్కడే మృతి చెందగా, మరో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం తెలిసినవివరాల ప్రకారం, మృతుడు మామిడిగుండాల గ్రామపంచాయతీ పరిధిలోని మేడికుంట గ్రామానికి చెందిన తెల్లం రామ్మూర్తి (30). వ్యవసాయ కూలీగా పనిచేస్తున్న రామ్మూర్తి తన స్నేహితుడు చింత రవితో (35) కలిసి మోటార్ సైకిల్ పై ఇల్లందు వైపు వెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. స్పష్టమైన కారణాలు తెలియనప్పటికీ, బైక్ వేగంగా నడపడం వల్ల అదుపు తప్పి చెట్టును ఢీకొట్టినట్టు తెలుస్తోంది.ప్రమాద సమయంలో రామ్మూర్తి తలకు తీవ్ర గాయాలు కావడంతో ఆయన స్పాట్ లోనే ప్రాణాలు కోల్పోయారు. ఆయనతో ఉన్న చింత రవి తీవ్రంగా గాయపడగా, స్థానికులు వెంటనే 108 అంబులెన్స్ ద్వారా ఆయనను ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతానికి రవి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు.ప్రమాద సమాచారం అందుకున్న ఇల్లందు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు పూర్తి వివరాలతో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



# తిరుమలశ్రీవారిని దర్శించుకున్న ప్రజా గొంతుక రిపోర్టర్.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,మే 17:

మెదక్ జిల్లా శివంపేట మండల కేంద్రానికి చెందిన ప్రజా గొంతుక రిపోర్టర్ సానే ఆనంద్ కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలు పాడిపంటలతో ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని మనస్పూర్తిగా దేవదేవుని ప్రార్థించడం జరిగింది. శివంపేట మండల రిపోర్టర్ సానే ఆనంద్ తో పాటు వారి మిత్రులు ఇసుగారి మల్లేష్, దొడ్లే సంతోష్ కుమార్ శ్రీవారి దర్శనం చేసుకోవడం జరిగింది.

# రైతులను నట్టేట ముంచుతున్న కొనుగోలు కేంద్రాలు

వెంటనే దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాలి సయ్యద్ షా మహ్మద్ హుస్సైని

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)



పరిగి నియోజకవర్గం పరిధిలోని,కుల్కచర్ల మండలంలోని ముజాహిద్‌పూర్ గ్రామంలో వడ్లు కొనుగోలు ప్రక్రియలో రైతులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారు అని హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ షా మహ్మద్ హుస్సైని ఆరోపించారు.ఒక్కో క్వింటాల్ వడ్లపై అక్రమంగా 5 కిలోల వరకూ తరుగుతుండగా, అధికారుల అనుమతి లేకుండా వడ్లు తూర్పర చేయడం, హమాలీ పేరిట ప్రభుత్వం నిర్ణయించకుండా రూ.35 వసూలు చేస్తూ రైతులను భాధిస్తున్నారని తెలిపారు. వడ్లు కొనుగోలు ప్రక్రియలో తారతమ్యాల వల్ల ఆలస్యం జరుగుతూ, ఇటీవల వర్షాలతో వడ్లు తడిసి పాడవుతున్నాయన్నారు.తూకం విషయంలో అస్పష్టత ఉంది. ఏపీఎం కుల్కచర్ల ఒక గిన్నీ బ్యాగ్ 41.600 నుండి 42 కిలోలుగా తూకం చేస్తున్నామంటూ చెబుతుండగా, డి ఎస్ ఓ వికారాబాద్ మాత్రం 40.600 కిలోలే ప్రభుత్వం ఆమోదించిన ప్రమాణమని స్పష్టం చేశారని వెల్లడించారు. ఏపీవో కుల్కచర్ల మేడం మేము ఖచ్చితంగా 41కిలోల 600 గ్రాములు తూకం చేస్తాము అని కరాఖండిగా చెప్తున్నారు.ముఖ్యంగా, ఐకెపి మరియు పిఎసిఎస్ కేంద్రాలను నడిపే వ్యక్తులు రైస్ మిల్లర్లతో కుమ్మక్కై కమిషన్‌ల కోసమే వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారు.ఎక్కువ తూకం చేయడం ఇది రైతులకు నేరుగా నష్టాన్ని కలిగిస్తూ, మిల్లర్లకు పరోక్షంగా లాభాలు చేకూరుస్తోందని ఆయన ఆరోపించారు.ఇప్పటి వరకూ రైతుల దగ్గర నుంచి ఎక్కువగా ఎన్ని కిలోల వడ్లు తూకం వేసారు ఆ మొత్తాన్ని రైతులకు తిరిగి చెల్లించాలి.ఈ విషయమై,హెచ్ ఆర్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జనగాం వెంకట్ రెడ్డిలి ఆధ్వర్యంలో సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఈ అక్రమాలపై తక్షణ విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని, రైతులకు న్యాయం జరగాలని సయ్యద్ షా మహ్మద్ హుస్సైని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మంచిర్యాల కార్పొరేషన్ 78 కోట్లతో రహదారుల సుందరీకరణ

ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్





మంచిర్యాల నగర పాలక సంస్థలోని వ్యాపార ప్రాంతాల రహదారుల సుందరీకరణకు 78 కోట్ల రూపాయలు మంజూరైన ట్లు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తెలిపారు. శనివారం వ్యాపారస్తులతో కలిసి మార్కెట్ చౌరస్తా లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ మార్కెట్ రోడ్, శ్రీనివాస టాకీస్ రోడ్, వాటర్ ట్యాన్క్, వెంకటేశ్వర టాకీస్, శ్రీ విశ్వనాథ ఆలయం, కాలేజ్ రోడ్ల లలో సుందరీకరణకు శ్రీకారం చుట్టనున్నట్లు చెప్పారు. రహదారుల విస్తరణ, భూగర్భ మురికి కాలువలు, ఫుట్ పాత్ నిర్మాణ పనులను జూన్ మాసంలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆలయం దుకాణాల సముదాయంతో పాటు నిబంధనలకు విరుద్ధంగా ఉన్న కట్టడాలను తొలగిస్తామన్నారు. తన ఇంటి ముందు నుంచి టూ టౌన్ అనుసంధానంగా ఓవర్ బ్రిడ్జి నిర్మాణం రెండు నెలలలో చేపట్టనున్నట్లు వెల్లడించారు. 2027 లోపు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించి ప్రజలకు అంకితం చేస్తానని స్పష్టం చేశారు. ఆసుపత్రిలో పేద వారికి ఆధునిక వైద్య సేవలు అందిస్థానని భరోసా ఇచ్చారు. వారంలో ఐ టీ పార్కు వెంపల్లిలో ఇండస్ట్రీయల్ పార్కు ఏర్పాట్ల ప్రక్రియ వారం రోజుల్లో పూర్తవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. లే అవుట్, భూమి కేటాయింపు ఎలా అనే అంశాలపై నిర్ణయం తీసుకుని సకల సౌకర్యాలతో వ్యాపారస్తులకు భూమి విక్రయించడం జరుగుతుందని అన్నారు. ఐటీ పార్కులో తాను కూడా అందులో కోడి గుడ్ల ఎగుమతి, మామిడి ఇతర పండ్లు నిలువ చేసే కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయన్నట్లు చెప్పారు. ముల్కల్ల నుంచి గోదావరి నదిపై వంతెన నిర్మాణం ప్రక్రియ జరుగుతోందని, అలాగే ఐటీ పార్కుకు అనుసంధానం గా బసంత్ నగర్ వద్ద విమానాశ్రయం ఏర్పాటు కు గ్రీన్ సిగ్నల్ వచ్చిందని తెలిపారు. 45 కోట్లతో ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు మెరుగుపర్చడం వల్ల విద్యార్థుల సంఖ్య 4,800 మందికి పెరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తన నిర్ణయం నచ్చడంతో రాష్ట్రంలోని పాఠశాలల్లో సౌకర్యాల కల్పనకు పూనుకున్నారని తెలిపారు. అభివృద్ధి పై చర్చకు సిద్ధమాఅభివృద్ధి విషయంలో ఎవరు చర్చకు వచ్చిన లెక్కలతో సహా వివరించడానికి సిద్ధంగా ఉన్నానని సవాల్ చేశారు. బీఆరెస్ లా జీఓ లు తీసుకువచ్చి పాలాభిషేకం చేయడం లేదని పక్కాగా నిధులు తీసుకువస్తున్నానని తెలిపారు. వచ్చే శాసనసభ ఎన్నికల ఏడాది ముందు అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజల్లో మమేకం అవుతానని తెలిపారు. స్పోర్ట్స్ స్టేడియం నిర్మించాల్సి ఉందని అన్నారు. నియోజకవర్గంలో ఆరు వేల మందికి రాజీవ్ యువ శక్తి పథకం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రవాణా శాఖ అధికారి కి వినతి పత్రం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రైవేట్ స్కూల్స్ బస్సులు పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించకుండా చూడటం డ్రైవర్లకు చట్టబద్ధమైన హక్కులు ఖాకీ యూనిఫామ్ ఇవ్వాలని కోరుతూ జిల్లా రవాణా శాఖ అధికారి సంగం వెంకట పుల్లయ్య కి వినతి పత్రం అందజేసిన సామాజిక సేవకులు కర్నే బాబురావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రైవేట్ స్కూల్స్ బస్సులు పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించకుండా చూడటం డ్రైవర్లకు చట్టబద్ధమైన హక్కులు ఖాకీ యూనిఫామ్ ఇవ్వాలని కోరుతూ జిల్లా రవాణా శాఖ అధికారి సంగం వెంకట పుల్లయ్య కి భద్రాచలంలోని ఆయన కార్యాలయంలో వినతి పత్రం అందజేసినట్లు సామాజిక సేవకులు కర్నే బాబురావు విలేకరులకు తెలిపారు. మర్యాదపూర్వకంగా ఆర్టీవో పుల్లయ్య ని శాలువాతో సత్కరించి తమ అభిమానాన్నిచాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో ఉన్నటువంటి వివిధ ప్రైవేట్ స్కూల్ బస్సులోనిబంధనలకు విరుద్ధంగా పరిమితికి మించి విద్యార్థిని విద్యార్థులను ఎక్కిస్తున్నారనీ.బస్సుల ఫిట్నెస్, ఇన్సూరెన్స్ ఫోర్సులో ఉందా లేదా తనిఖీలు నిర్వహించాలి ప్రభుత్వ నిబంధనల ప్రకారం బస్సులు ఉన్నాయా లేదా చూడాలి.అలాగే విద్యార్థిని విద్యార్థుల భద్రతపై సరైన అవగాహన ఉండటంతో పాటు సరైన డ్రైవింగ్ అలవాట్లు ఉన్న నైపుణ్యత డ్రైవింగ్ స్కిల్స్ ఉన్న డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న డ్రైవర్లను నియమించే విధంగా చూడాలి వారికి తగు శిక్షణ ఇప్పించాలి ప్రత్యేకించి రాష్ డ్రైవింగ్ సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయకుండా చూడాలి దీనితో బాటు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు కూడా డ్రైవర్లకు తగు గుర్తింపు ఇవ్వాలి. చట్టబద్ద హక్కులు అమలు చేయాలి. ప్రతి డ్రైవర్ కి రెండు జతల యూనిఫాం బూట్లు ఇప్పించే విధంగా ప్రవేట్ స్కూల్ యజమాన్యాలకు తగు ఆదేశాలు జారీ చేయగలరని ఆయన విజ్ఞప్తి చేశారు.



# ప్రమాదంలో మృతి చెందిన కార్మికుడి భార్యకి కోటి రూపాయల ప్రమాద భీమా అందజేత

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్

రామకృష్ణపూర్ పట్టణానికి చెందిన కమిషెట్టి కిరణ్ కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదం లో మృతి చెందినాడు మృతుడు ,కాశీపేట 2 ఘని కి చెందినా సింగరేణి ఉద్యోగి . ఎలాంటి భీమా ప్రీమియం చెల్లించకుండా కేవలం సింగరేణి ఎస్బిఐ బ్యాంకు మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం అకౌంట్ లో కోటి రూపాయల భీమా మంజూరు చేయడం జరిగింది. ఇట్టి చెక్ ను నామిని మృతుని భార్య కొమిశెట్టి కోమాల కు శనివారం రామకృష్ణపూర్ బ్యాంకు ఆవరణలో మంచిర్యాల ఎస్బిఐ రీజినల్ మేనేజర్ రితేష్ కుమార్ గుప్త ఆర్ బి ఓ ఎస్ వి ఈ చీఫ్ మేనేజర్ శ్రీనివాస్ మూర్తి మృతుని కుటుంబానికి అందించినారు ఈ కార్యక్రమం లో బ్రాంచ్ మేనేజర్ గుగులోత్ గోపాల్ బ్యాంక్ ఉద్యోగులు ప్రశాంత్,రామ కార్తిక్, వెంకటేశ్. రాజేంద్ర ప్రసాద్ , చందు రమాదేవి పాల్గొన్నారు

# జిల్లాలో నకిలీ విత్తనాలను అరికట్టే పూర్తి బాధ్యత డీలర్లపై ఉన్నదని...

–జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 17 (ప్రజా గొంతుక):



శనివారం ఐడీఓసీ సమావేశం హాల్ నందు వ్యవసాయ శాఖ ఆధ్వ ర్యంలో కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సౌజన్యంతో డీలర్లకు ఈ–పోస్ యంత్రాల పంపిణీ కార్య క్రమంలో జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ, రైతులకు ఎలాంటి ఇబ్బందు లు కలగకుండా నకిలీ విత్తనాలను అరికట్టి, అవసరమైన ఎరువులనుఅందుబాటులోఉంచాలనిఅన్నారు. ఈసారి రుతుపవనాలు ముందు గానే వస్తుండటంతో, వానలు ముందు గానే కురిసే అవకాశముం దని వాతావర ణ శాఖ చేసిన సూచ నల మేరకు రైతులు ఖరీఫ్ పంటకు సిద్ధమవుతున్నారన్నారు. జిల్లాలో రైతులు ఎన్నో ఆశలతో పత్తి సాగు చేస్తారని, నకిలీ విత్తనాల వలన వారి శ్రమ వృథా కాకుండా చూడా ల్సిన బాధ్యత డీలర్లపై ఉందని పేర్కొన్నారు. నకిలీ విత్తనాలు విక్రయించకుండ నాణ్య మైన ప్రభుత్వ గుర్తింపు పొందిన కంపెనీల విత్తనాలు మాత్రమే విక్రయించాలన్నారు. ఇట్టి విషయంలో రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. విత్తనాలు, ఎరువుల కృత్రిమ కొరత సృష్టించడం, అధిక ధరలకు విక్రయించడం తగదని హితవు పలికారు. దుకాణాలను స్వయం గా సందర్శించి తనిఖీలు చేస్తామని తెలి పారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటా మని, తప్పనిసరిగా పీడీ యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతుల సంక్షేమమే ప్రథమ లక్ష్యంగా అధికారులు, డీలర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయం మేరకు రైతులు నకిలి విత్తనాలతో మోసపోకుం డా వాటి సరఫరా పై పూర్తి స్థాయిలో నిఘా ఉంచి కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని అన్నారు.నకిలీ విత్తనాల పై రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని,అలాగే వ్యవ సాయ శాఖ అధికారులతో కలసి తనిఖీ లుచెయ్యడంజరుగుతుందనిఅన్నారు.గతంలో నకిలీ సీడ్స్ విషయంలో చాలా కేసులు నమోదు అయ్యాయని, గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వ యంత్రాంగం తీసుకున్న చర్యల వల్ల నకిలీ విత్తనాల కేసులు తగ్గాయని అన్నారు. ఇతర రాష్ట్రాల నుండి జిల్లాలోకి వరి ధాన్యం రాకుండా జిల్లా సరిహద్దులో 6 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి నివారించడం జరిగిందన్నారు. ఈసారి ఋతు పవనాలు ముందస్తుగా వచ్చే అవకాశం ఉన్నందున డీలర్లు రైతులకు మంచి నాణ్యమైన విత్తనాలు అందజేయాలని, రైతులను మోసం చెయ్యాలనే ఉద్దేశ్యంతో నకిలీ విత్తనాలు అమ్మిన, సరఫరా చేసేవారిపై పీడీ యాక్ట్ కేసులు సైతం నమోదు చేయబడతాయని హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడైనా వాటి సమాచారం ఉన్న పోలీస్ లేదు వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయాలని, డీలర్స్, షాపు యజమానులు బాధ్యులు కావద్దని కోరారు.అనంతరం కలెక్టర్ విత్తనాల సరఫరాలో పారదర్శకత కోసం కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారి సౌజన్యంతో కొత్త ఈ–పాస్ మిషన్ యంత్రాలను 511 మందికి డీలర్లకు అందజేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడంలో ఈ మిషన్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సంగీత లక్ష్మి, జిల్లా కో–ఆపరేటివ్ అధికారి శ్రీనివాస్, డిఎస్పీ మొగలయ్య, మండల వ్యవసాయ శాఖ అధికారులు, కోరమాండల్ ప్రతినిధి గోవింద్ రావు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# బీపీ మండల్ సిఫారసుల సాధననే ప్రతి ఒక్కరి లక్ష్యం అవ్వాలి అని డిమాండ్

తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మాజీ మంత్రివర్యులు ప్రముఖ నాయకులు శ్రీనివాస్ గౌడ్

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)



బీపీ మండల్ సిఫారసుల సాధననే ప్రతి ఒక్కరి లక్ష్యం అవ్వాలి తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్బీపీ మండల సిఫారసులపై పోరాడేందుకు మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్ మద్దతు కోరిన భేరి రామచంద్ర యాదవ్, ఈ సందర్భంగా వారు ఈ విధంగా ప్రకటన చేస్తూ పార్టీలకతీతంగా కులమతాలకు అతీతంగా మండల్ డే జరుపుకుందాం అని బిందెశ్వర్ ప్రసాద్ మండల్ సిఫారసులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని చేసే పోరాటంలో మాజీ మంత్రివర్యులు గౌరవ శ్రీనివాస్ గౌడ్ గారి మద్దతు కోరిన తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్. ముఖ్యంగా బీసీల ఆరాధ్య దైవమైన బిందెశ్వర్ ప్రసాద్ మండల్ ఆగస్టు 7న మండల్గా ప్రకటించుకుని ఉద్యమం చేద్దామని 8 వారాలపాటు బీపీ మండల్ జ్ఞాపకార్థం వారోత్సవాలు జరుపుకుంటూఉద్యమం చేసి మండల్ సిఫార్సు చేసిన 40 అంశాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అమలు చేయాలని రాతపూర్వకంగా విజ్ఞప్తిని చేద్దామని బేరి రామచంద్ర యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ ఐక్యవేదిక సలహాదారు ఆర్కే సాయన్న ముదిరాజ్ బీసీ ఐక్యవేదిక సలహాదారు సలహా ప్రకారం రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు వ్రాతపూర్వకంగా విజ్ఞప్తి చేద్దామని కార్యవర్గం నిర్ణయించడం జరిగింది. పార్టీలకతీతంగా కులమతాలకతీతంగా తెలంగాణ రాష్ట్ర ఉద్యమం స్ఫూర్తిగా తీసుకొని సామాజిక ఉద్యమమైన బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేసి అధికారమే అంతిమ లక్ష్యంగా మండల్ గారి 40 అంశాల అమలు కొరకు బీసీల అందరిని కలుపుకొని ఎస్సీ ఎస్టీ మైనారిటీస్ బహుజనుల మద్దతుతో రాజ్యాధికారం సాధిద్దామని బేరి రామచంద్ర యాదవ్ పిలుపునిచ్చారు. అందులో భాగంగా మాజీ మంత్రివర్యులు ప్రముఖ నాయకులు శ్రీనివాస్ గౌడ్ గారి మద్దతు కోరడం జరిగింది. శ్రీనివాస్ గౌడ్ గారు కూడా బీసీ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ మండల్ గౌరవార్థం ఎనిమిది వారాల వారోత్సవాలు జరుపుటకు మద్దతు తెలిపారు. ఈ సందర్భమును పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరీ రామచంద్ర యాదవ్ తన సందేశంలో బీసీల అందరూ ఏకం కావాలని ఐకమత్యంతో రాజ్యాధికారం సాధించుకుందామని తెలిపారు. బీసీలకు సామాజిక న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదని అధికారం మాస్టర్ కి అని అన్ని సమస్యలకు పరిష్కారం మార్గం అని తెలియజేస్తూ ఈ ఉద్యమంలో బీసీ లందరూ ఐకమత్యంతో పాల్గొనాలని కోరడం జరిగింది. మన ఓట్లు మనం వేసుకొని బహుజనులందరూ ఎంపీ ఎమ్మెల్యేలు గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. పేదలందరికీ విద్యా ఉద్యోగం ఉపాధి మరియు విద్యా వైద్యం తో పాటు సామాజిక న్యాయం జరిగే వరకూ పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు గ్రామస్థాయి నుండీమండల జిల్లా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం రాజధానుల వరకు బీసీ ఉద్యమం తీసుకుపోదామని ప్రముఖుల అందరి సహకారం తీసుకొని ఉద్యమం చేద్దాం.అని ముఖ్యంగా యువత మహిళలను కలుపుకుంటూ ఉస్మానియా యూనివర్సిటీ స్టూడెంట్స్ తో కేంద్రీయ విశ్వవిద్యాలయ స్టూడెంట్స్ తో పాటు ఉద్యమం చేస్తామని అందరూ భాగస్వాములు కావాలని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వారికి పిలుపునిచ్చారు. శ్రీనివాస్ గౌడ్ మాజీ మంత్రివర్యులను కలిసిన వారిలో బేరి రామచంద్ర యాదవ్, తెలంగాణ ఉద్యమ నాయకుడు రాజారాం యాదవ్, మేదర సంఘం వెంకట్, పద్మశాలి కృష్ణ, రజక సంఘం రమేష్, నాయి బ్రాహ్మణ సంఘం కుమార్ తో పాటు బృందంతో పాటు బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ అన్ని కులాలకు చెందిన నాయకులు సంపూర్ణ మద్దతును ప్రకటించారు.



# టి.డబ్ల్యూ.జే.ఎఫ్ 3వ జిల్లా మహాసభల పోస్టర్లను ఆవిష్కరణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

సమాజ శ్రేయస్సులో జర్నలిస్టుల పాత్ర కీలకం : ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం సమాజ శ్రేయస్సులో జర్నలిస్టుల పాత్ర కీలకమని భద్రాచలం ఏఎస్పి విక్రమ్ కుమార్ సింగ్ అన్నారు.శుక్రవారం భద్రాచలం ఏఎస్పి కార్యాలయంలో ఆయన ప్రత్యేక ఛాంబర్లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తృతీయ మహాసభల పోస్టర్లను యూనియన్ నాయకులతో కలసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న సంఘవిద్రోహక చర్యలను పోలీసుల దృష్టికి తీసుకు వచ్చి శాంతియుత వాతావరణాన్ని కల్పించడంలో విలేకరుల పాత్ర కీలకంగా ఉందన్నారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వ్యక్తుల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులు,స్థానికంగా నెలకొన్న సమస్యలను జర్నలిస్టులు పోలీసుల, ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ మెంబర్ కర్ర అనిల్ రెడ్డి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పూదోట సూరిబాబు, గుండెబోయిన వెంకటేశ్వర్లు,రాష్ట్ర కమిటీ సభ్యులు డి రవికుమార్,జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ సంపత్ కుమార్ రెడ్డి, యూనియన్ నాయకులు సుధీర్, సాయి కౌశిక్, నవీన్, అనిల్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడే ప్రగతికి నిర్దేశకుడు

ప్రజా గొంతుక న్యూస్ మే 17 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



(కొత్తగూడెం) ఉపాధ్యాయుడు ఎల్లవేళలా నిత్య విద్యార్థిగా ఉంటూ ఎప్పటికప్పుడు నూతన బోధన మెళకువలను అభివృద్ధి పరచుకుంటూ వాటి సహాయంతో విద్యార్థుల్లో అంతర్లీనంగా ఉండే అంతర్గత నైపుణ్యాలను మరియు సామర్థ్యాలను గుర్తిస్తూ, వెలికితీస్తూ వారిని ఉత్తమ పౌరులుగా సమాజానికి అందించే అరుదైన గురుతర బాధ్యత ఉపాధ్యాయులదే, కావున అందుకు కృషి చేయాలని కొత్తగూడెం మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రభుదయాల్ కోరారు. పాత కొత్తగూడెం జిల్లా విద్యా శిక్షణ సంస్థలో నిర్వహించబడుతున్న ఉపాధ్యాయుల ప్రత్యేక శిక్షణ శిబిరంలో ఆయన పాల్గొని పలు విద్యా విషయాలను, నూతన విద్యా పోకడలను గూర్చి వివరించారు. విద్యారంగంలో ప్రాథమిక విద్య పునాది వంటిదని ఆ స్థాయిలోనే విద్యా పునాదులు సక్రమంగా ఉంటే ఆపై ఎంతటి స్థాయిలనైన సులభంగా విద్యార్థులు అధిగమిస్తారన్నారు. విద్యాబుద్ధులు నేర్పుతూ శ్రేయోభిలాషిగా ఉండే ఉపాధ్యాయులను విద్యార్థులు తమ జీవితాంతం గుర్తుంచుకుంటారన్నారు. అందుకే అన్ని వృత్తుల్లో కెల్లా ఉపాధ్యాయ వృత్తి శ్రేష్టమైనది అన్నారు. ప్రభుత్వం అనేక విద్యా నూతన సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందనీ, ఇది మంచి పరిణామమన్నారు. అదే రీతుల్లో చిత్తశుద్ధితో కృషి చేస్తే అద్భుత ఫలితాలను సాధించవచ్చన్నారు. ఈనెల 20 నుండి 24 వరకు నిర్వహించే మండల స్థాయి శిక్షణ కార్యక్రమాలను సమర్ధవంతంగా, సౌకర్యవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ శిబిరంలో జిల్లా స్థాయి, మండల స్థాయి రిసోర్సపర్సన్లు పాల్గొన్నారు.

# 'రేపటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేద్దాం'

కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు అచ్చంపేట నియోజకవర్గంలో పర్యటించనున్న నేపథ్యంలో ఆ పర్యటనను విజయవంతం చేద్దామని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ పిలుపునిచ్చారు. 12,600 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేయనున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు తరలిరావాలన్నారు.



# పులిజాలలోభక్తిశ్రద్ధలతో హెూమాలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



అచ్చంపేట మండలంలోని పులిజాలలో శనివారం బొడ్రాయి, దేవతా విగ్రహాల ప్రతిష్ఠాపన మహెూత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. ఉదయం హెూమాలు నిర్వహించారు. ఆంజనేయ స్వామి, శివాలయంలో గణపతి, సుబ్రహ్మణ్య స్వామి, నవగ్రహాలు, ధ్వజస్తంభం, బొడ్రాయి (నాభిశిల), పోచమ్మ, ముత్యాలమ్మ, కోట మైసమ్మ విగ్రహాల ప్రతిష్ఠాపన సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. మాధవరెడ్డి, జంగాచారి, రామాచారి, శేఖరాచారి, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకే టికెట్ తేల్చి చెప్పిన ఎమ్మెల్యే

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి




వరంగల్ జిల్లా నెక్కొండ మండలం బ్లాక్ కాంగ్రెస్ సంస్థాగత సన్నాహక ఎన్నికల సమావేశం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి , పీసీసీ పరిశీలకులు ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్, మేడి రవిచంద్ర, డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను శ్రమను పార్టీ గుర్తిస్తుందని, పార్టీ నాయకులు, కార్యకర్తల ఏకాభిప్రాయంతోనే స్థానిక సంస్థల ఎన్నికలలో అభ్యర్థులకు టికెట్లు అని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి స్పష్టం చేశారుమన నియోజకవర్గంలో మెజార్టీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందని పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను అన్ని రకాలుగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు ప్రతి ఒక్కరూ పార్టీ కోసం కష్టపడి సర్పంచ్ ఎంపీటీసీ అధిక స్థానాలు గెలవాలని సూచించారు ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఏకతాటిపై ఉందని అన్నారుడీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో మాధవ రెడ్డి సీనియర్ నాయకులు అని వారికీ అధిస్థానం తగిన స్థానం కల్పించాలని పార్టీ పదవులు చేపట్టిన వారు కార్యకర్తలను నాయకులను సమన్వయం చేసుకొని మరింత మెరుగ్గా పని చేయాలని కోరారుకార్యక్రమంలో పీసీసీ మెంబర్ సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నర్సంపేట మార్కెట్ ఛైర్మెన్ పాలాయి శ్రీనివాస్, నెక్కొండ మార్కెట్ ఛైర్మెన్ రావుల హరీష్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు దేవేందర్ రావు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు బక్కి అశోక్, గోపాల్ నాయక్, హరిబాబు, పీఏసీఎస్ చైర్మెన్లు దామోదర్ రెడ్డి, రమణా రెడ్డి, నెక్కొండ పట్టణ అధ్యక్షుడు హరిబాబు, తదితరులు పాల్గొన్నారు

# శ్రీ గురు పీఠ ప్రారంభోత్సవానికి అందరూ ఆహ్వానితులే.

శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగొని శివకుమార్ గౌడ్ పిలుపు.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,మే 17:



మెదక్ జిల్లా.శివంపేట మండలం, గూడూరు గ్రామంలో నూతనంగా సర్వాంగ సుందరంగా నిర్మితమైనటువంటి శ్రీ గురు పీఠంలో జూన్ మూడో తారీఖున జరిగే శ్రీ గణేశ సహిత శ్రీ దత్తాత్రేయ మహాస్వామి, శ్రీ శ్రీపాద వల్లభులు, శ్రీ నృసింహ సరస్వతి, శ్రీ మాణిక్య ప్రభు, శ్రీ అక్కలకోట స్వామి సమర్థ, శ్రీ సాయినాథ మహారాజ్ వారికి జులాదివాసం జరపడానికి కాకినాడ యానం నుంచి సముద్ర జలాలను,మానస సరోవరం నుంచి తెచ్చిన జలాలు, మంత్రాలయం నుంచి తుంగభద్ర జలాలను, బీచుపల్లి నుంచి కృష్ణా నది జలాలను, బాసర నుంచి గోదావరి జలాలను, కుంభమేళాలనుంచి తెచ్చిన మహా కుంభమేళా పరమ పవిత్రమైన జలాలతో జలాధివాసము నిర్వహించబడును, అరుదైన అతి పవిత్రమైన జలాలను తలపై చల్లుకుంటే సర్వదోషాలు హరిస్తాయి, కావున భక్తులందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకొని పునీతులు అవుతారని ఆ దివ్య గురు మూర్తుల కరుణ మీ పై వర్షిస్తుందని సవినయంగా మనవి చేస్తున్నాము.

# కుల్కచర్ల నూతన ఎస్ఐ.రమేష్ కు ఘనంగా సన్మానం

ప్రెస్ క్లబ్ 1 అధ్యక్షులు దనంజయ గౌడ్. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల) :



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు స్వీకరించిన రమేష్ కుమార్ ని మండల పాత్రికేయులు ప్రెస్ క్లబ్ 1 అధ్యక్షులు దనంజయ గౌడ్,గౌరవ అధ్యక్షులు ఎర్రం రాములు, కార్యదర్శి నల్లమల మొగులయ్య, ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి,ఘనంగా స్వాగతం పలుకుతూ సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్ఐ. రమేష్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలలో శాంతి భద్రతల విషయంలో పూర్తిస్థాయిలో సహకరిస్తానని తెలియజేయడం జరిగింది.తర్వాత ప్రెస్ క్లబ్ 1 అధ్యక్షులుకు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు నమస్తే రిపోర్టర్ ముజాహిద్ పూర్ కృష్ణ,చంద్ర రిపోర్టర్ దోరెపల్లి శ్రీనివాస్,కోశాధికారి చంద్రశేఖర్ తెలంగాణ కేసరి,సంయుక్త కార్యదర్శులు పాలేపల్లి వెంకటేష్ తెలంగాణ ఎక్స్ ప్రెస్,నెమలికంటి కృష్ణ ఎన్99,పరిగి కన్వెన్సీ ఎబి.న్యూస్ రిపోర్టర్ మోత్కూర్ కృష్ణ,ప్రజా గొంతుక ఘంటసాల పెంటయ్య, ప్రజా జ్యోతి శావుకు కేశవులు,మనసాక్షి రిపోర్టర్ అంతారం హన్మంత్ ఉన్నారు.

# గిరిజన సంక్షేమం లక్ష్యంగా మే 19న ప్రారంభం కాబోయే "ఇందిర సౌరగిరి జల వికాస పథకం"

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



రాష్ట్రంలోని గిరిజనుల ఆర్థిక, సామాజిక అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తీసుకొచ్చిన "ఇందిర సౌరగిరి జల వికాస పథకం" ను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి ఈ నెల 19వ తేదీన నాగర్‌కర్నూల్ జిల్లా, అచ్చంపేట నియోజకవర్గం, అమ్రాబాద్ మండలం, మాచారం గ్రామంలో ఘనంగా ప్రారంభించనున్నారు. ఈ పథకం ద్వారా గిరిజన రైతులకు సాగునీటి సదుపాయాలు, వాణిజ్య పంటల సాగు, ఆధునిక వ్యవసాయ పద్ధతుల అమలుతో పాటు, స్థిరమైన ఆదాయాన్ని అందించాలనే లక్ష్యంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకతతో, వేగవంతంగా అమలు చేస్తున్న ఈ పథకం, గిరిజనుల జీవన ప్రమాణాలను గణనీయంగా మెరుగుపరచనుంది. పథకం ప్రారంభోత్సవానికి సంబంధించి ఏర్పాట్లను అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, జిల్లా అటవీ అధికారి రోహిత్ గోపిడి లు కలిసి శనివారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా బహిరంగ సభా వేదిక, ఫోటో ఎగ్జిబిషన్, హెలిపాడ్, మీడియా పాయింట్, భద్రతా ఏర్పాట్లు, బారీ కెడింగ్, పైలాన్ నిర్మాణ పనులు తదితర ఏర్పాట్లను సమీక్షించారు. కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పలు శాఖల మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారు. పథకంలో భాగంగా మాచారం గ్రామంలో 50 ఎకరాల ఆర్ఓఎఫ్ఆర్ భూములను 27 మంది గిరిజన లబ్ధిదారులకు కేటాయించి, అవగాడో, మామిడి, నిమ్మ, దానిమ్మ, బత్తాయి, వెదురు మొక్కల నాటింపు పూర్తి చేశారు. వాటికి అవసరమైన డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ వ్యవస్థల ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఈ పథకం ద్వారా రైతులకు వ్యవసాయ రంగంలో స్థిర ఆదాయం లభించే అవకాశం కలుగుతోందని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటన సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అత్యంత పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పథకానికి సంబంధించి ప్రతి ఒక్క అంశాన్ని జాగ్రత్తగా అమలు చేసి, లబ్ధిదారులకు గరిష్ఠ ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, వివిధ శాఖల అధికారులు, పోలీస్ విభాగం, అటవీశాఖ, ఉద్యానవన శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పాంబండ క్షేత్రాన్ని దర్శించుకున్న పాత్రికేయులు

సమాజంలో పాత్రికేయుల సేవలు మరువలేనివి.పాంబండ దేవాలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి.
కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):





వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ఏకశిలా పర్వతంగా పిలువబడిన శ్రీ రామలింగేశ్వర స్వామిని నూతనంగా ఏర్పడిన ప్రెస్ క్లబ్ 1 అధ్యక్షులు తిరుమలపూర్ ధనుంజయ గౌడ్,గౌరవ అధ్యక్షులు ఎర్రం రాములు,ప్రధాన కార్యదర్శి నల్లమల మొగులయ్య ఆధ్వర్యంలో పాత్రికేయ మిత్రులు స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో పాత్రికేయుల సేవలు మరువలేనివని కొనియాడారు. పాత్రికేయులు మీ వంతు సహాయ సహకారాలు,దేవాలయ సమాచారాన్ని ప్రతి ఒక్కరికి అందిస్తూ దేవాలయ అభివృద్ధికి సహకరించాలని కోరినారు. ముఖ్యంగా నూతనంగా ఏర్పడిన ప్రెస్ క్లబ్ 1 కమిటీకి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపి శాలువతో దేవాలయ ప్రాంగణంలో ఘనంగా చిరు సన్మానం చేశారు.తర్వాత దళిత సంఘాల ముఖ్య నాయకులు,చెల్లాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పిఎస్ హెచ్ఎంఎస్.వికారాబాద్ జిల్లా అధ్యక్షులు తుప్పలి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో మండల దళిత సంఘం కోశాధికారి శివని చుక్కయ్య,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నాగని వెంకట్ రాములు,దళిత సంఘం మాజీ అధ్యక్షులు జెట్టిగళ్ల వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శి సాలేటి రవికుమార్,స్వేరో సంఘాల జిల్లా నాయకులు సాలేటి వెంకట్ నాయకులతో కలిసి నూతనంగా ఏర్పడిన ప్రెస్ క్లబ్ 1 కమిటీకి శుభాకాంక్షలు తెలుపుతూ,స్వీట్ పంచుతూ శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ గోవర్ధన్ రెడ్డి,ప్రెస్ క్లబ్ 1 ఉపాధ్యక్షులు దోరేపల్లి శ్రీనివాస్,కృష్ణ,చంద్రశేఖర్,పాలేపల్లి వెంకటేష్,నెమలి కంటి కృష్ణ, మోత్కూర్ కృష్ణయ్య,ఘంటసాల పెంటయ్య,శావుకు కేశవులు,సురేష్ తదితరులు ఉన్నారు.

# బుద్ధిష్ట్ లపై దాడి చేసిన దుండగులను వెంటనే శిక్షించాలి...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 17 (ప్రజా గొంతుక ):



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో స్థానిక పాత హౌసింగ్ బోర్డ్ కాలనీ పార్కుఈనెల 12వ తేదీన బుద్ధ పూర్ణిమ రోజు నిర్మల్ జిల్లా, ముధోల్ గ్రామంలో ప్రభుత్వ భూమిలో బుద్ధ విగ్రహాన్ని స్థాపించి బుద్ధ జయంతి ఉత్సవాన్ని నిర్వహిస్తున్న బుద్ధిష్ట్ లపై ముధోల్ గ్రామానికి చెందిన కొంతమంది దుండగులు దాడి చేసి, దౌర్జన్యం చేసి గాయపరిచిన వారిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని "బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా"జోగులాంబ గద్వాల జిల్లా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ప్రజల మధ్య కుల, మత భేదాలు సృష్టిస్తున్న అరాచక శక్తుల పైన వెంటనే పోలీస్ యంత్రాంగం సమగ్ర విచారణ జరిపి దాడి చేసిన దుండగులపై వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి. ఈ సంఘటనపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి బుద్ధుని అభిమానులకు అన్ని విధాలుగా అండదండలుగా ఉండాలని వారి కోరిక మేరకు ఆ ప్రభుత్వ భూమిలోనే బుద్ధుని విగ్రహం స్థాపించు టకు వారికి సహకరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వి ఎస్ ఐ గద్వాల జిల్లా అధ్యక్షులు సిద్ధార్థ కృష్ణ, బిఎస్ఐ సుభాన్ ఉపేర్, బహుజన రాజ్యసమితి గద్వాల జిల్లా వాల్మీకి తదితరులు ఉన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలి

వినాయక నగర్ ఏఎన్ఎం వి.మంగ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :-



ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని వినాయక నగర్ సబ్ సెంటర్ ఏఎన్ఎం వి.మంగ అన్నారు. శనివారం మధుర నగర్ బస్తీ దావఖానలో ప్రపంచ అధిక రక్తపోటు దినోత్సవ సందర్భంగా అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వినాయక నగర్ సబ్ సెంటర్ ఏఎన్ఎం వి.మంగ మాట్లాడుతూ.. ప్రపంచ ఆరోగ్య సంస్థ నినాదం ప్రకారం రక్తపోటు స్థాయిని తెలుసుకొని అదుపులో ఉంచుకోవాలన్నారు. ఆరోగ్యకరమైన జీవిత కాలాన్ని పెంచుకొని రక్తపోటును అదుపులో, నియంత్రణలో ఉంచుకోకపోవడం వలన గుండె, మూత్రపిండాల వైఫల్యం,పక్షవాతం వస్తుందని అన్నారు. అధిక రక్తపోటు సైలెంట్ కిల్లర్ అని, ఎటువంటి లక్షణాలు లేకుండానే శరీరంలోని మెదడు,కండ్లు, గుండె,రక్తనాళాలు మూత్రపిండాలు తదితర అవయవాలను నిర్వీర్యం చేస్తుందన్నారు. 30 సంవత్సరాల పైబడిన వారు ప్రతి ఒక్కరూ వారి రక్తపోటు స్థాయిని ప్రతి సంవత్సరం పరీక్షించుకుని తెలుసుకోవాలని ఆమె సూచించారు. ఒకవేళ అధిక రక్తపోటు ఉందని గుర్తిస్తే ప్రాథమిక దశలోనే చికిత్స తీసుకోవడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. ప్రతిరోజు తప్పనిసరిగా వ్యాయామం, నడవడం చేయాలని, మానసిక ఒత్తిడి తగ్గించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు జ్యోతి, ఝాన్సీ,స్వరూప,సరిత,యాకలక్ష్మి అంగన్వాడి టీచర్ రమాదేవి,ఆయా మంగమ్మ మహిళలు,గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

# మిత్రునికి శుభాకాంక్షలు తెలియజేసిన నలపరాజు రమేష్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని హ్యాండ్లూమ్ మార్కెట్ కాంప్లెక్స్ రోడ్డులో మా సహచర మిత్రుడు హరికృష్ణ ఫ్రెండ్స్ మెన్స్ పాషన్ నూతన బట్టల షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలోబిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు నలపరాజు రమేష్,వారితో పాటు నోముల సుకుమార్ రెడ్డి పాల్గొని హరికృష్ణ కు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించడం జరిగింది.

# మద్దూరుగ్రామంలోన్యాయ విజ్ఞాన సదస్సు..

ముఖ్యఅతిథిగా సివిల్ కోర్టు జడ్జి మిథున్ తేజ.

ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా.



జోగులాంబ గద్వాల జిల్లాఅలంపూర్ సివిల్ కోర్టుపరిధిలోనిమానవపాడుమండలంమద్దూరు గ్రామంలో శనివారం మండల న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమానికిముఖ్యఅతిథిగా అల్లంపూర్ సివిల్ కోర్టు జడ్జిమిథున్ తేజ హాజరయ్యారు. ఈసందర్భంగాజడ్జిమిథున్,తేజమీడియాతో మాట్లాడుతూ,ప్రతిపౌరుడుచట్టాలపైఅవగాహనకలిగిఉండాలన్నారు. ఆర్థికలావాదేవీలు,భూక్రయవిక్రయాలకు,సంబంధించికచ్చితంగాలిఖితపూర్వక పత్రాలు కలిగి ఉండాలనీ,ఆయనఅన్నారు.రైతులుఏదైనా విత్తనాలు,ఎరువులు,ఖరీదుచేసినప్పుడు,సంబంధిత దుకాణంనుండి కచ్చితంగారసీదుపొందవలేననిఆయనఅన్నారు వస్తువుల్లోనాణ్యతలేకపోయినా ఏదైనా నష్టం వాటిల్లిన రసీదు ఉంటే న్యాయపరంగాలబ్ధిపొందేఅవకాశంఉంటుందన్నారు. అదేవిధంగామైనర్లువాహనాలునడపకూడదని,బాల్యవివాహాలనునిర్మూలించాలనిప్రతిఒక్కరుట్రాఫిక్,రూల్స్ పాటించాలనిన్యాయవాదులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోగవ్వల శ్రీనివాసులు,సీనియర్ న్యాయవాదులునారాయణరెడ్డి,శ్రీధర్,రెడ్డి,మధు,గజేంద్రగౌడ్,వెంకటేష్,తదితరులు,పాల్గొన్నారు.



# హెల్త్ కేర్ హెూమియోపతీ ఇంటర్నేషనల్ హాస్పిటల్ ప్రారంభం

ప్రజా గొంతుక న్యూస్,(మే17) సూర్యాపేట:

జిల్లా ప్రజలకు హెూమియోపతీ వైద్య సేవలను అందుబాటులో తీసుకుని రావడం హర్షణీయమని ప్రముఖ గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ అలుక ప్రేమ్ కుమార్, డాక్టర్ రామ్మూర్తి యాదవ్ అన్నారు. నిర్వాహకులు హెూమియోపతి వైద్యులుడాక్టర్ ప్రణీత్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్త్ కేర్ హెూమియోపతీ ఇంటర్నేషనల్ హాస్పిటల్ %డ% ల్యాబ్ సెంటర్ ను శనివారం నాడు జిల్లా కేంద్రంలోని శంకర్ విలాస్ సెంటర్ నందు డాక్టర్ అలుక ప్రేమ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెూమియోపతీ వైద్యం చాలా ప్రాచీనమైన వైద్యమని, పట్టణ ప్రాంతాలలో హెూమియోపతీ వైద్యానికి విశేషమైన ఆదరణ వున్నదని అన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ రామమూర్తి, మండవ నిరంజన్, యామా ప్రభాకర్, పొడిశెట్టి శ్రీనివాస్, అల్లాడి సత్యనారాయణ, సందు అంజయ్య, గుణగంటి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఏసీపీ ని కలిసిన ఎన్ హెచ్ ఆర్ సి (ఎన్జీవో) కమిటీ సభ్యులు

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట




వరంగల్ జిల్లా నర్సంపేటకు నూతనంగా వచ్చిన అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) రవీందర్ రెడ్డి ని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో) కమిటీ సభ్యులు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మరియు వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ శనివారం రోజున మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా యువత విచ్చలవిడిగా దొరుకుతున్న గంజాయి మత్తుకు బానిసలు అవుతు ఎక్కడపడితే అక్కడ ఘర్షణలకు పాల్పడుతూ నియోజకవర్గ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అటువంటి వారిని గుర్తించి అరికట్టడంలో మీ పోలీసు అధికారులు కఠినంగా చర్యలు తీసుకోవాలని తెలియజేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా గుట్కా, తంబాకు లాంటివి నియోజకవర్గం ఇష్టానుసారంగా విక్రయించడం జరుగుతుందని వాటిని అమ్ముతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. దీంతోపాటు ఇష్టానుసారంగా వ్యవహరించే భూ దందా దారులను, రౌడీ షీటర్ల పట్ల కూడా దృష్టి సారించాలని అన్నారు. దానికి ఏసీపీ రవీందర్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ చైర్మన్ భూక్య భద్రునాయక్, జిల్లా జనరల్ సెక్రటరీ చెన్నూరి రవి, జిల్లా సెక్రటరీలు మద్దెల శ్యామ్ కుమార్, గాదగోని బిక్షపతి, కొమ్ముక బాబు, జిల్లా యూత్ చైర్మన్ గోపగాని నాగరాజు, జిల్లా మహిళా సెక్రటరీ బండి విజయ, చెన్నారావుపేట మండల మహిళా చైర్మన్ ముంజలక్ష్మి, జిల్లా కౌన్సిల్ మెంబర్లు గుండు బాబ్జీ, కర్రి శివాజీ లతో పాటు సభ్యులు పాల్గొన్నారు.

# మధిర మున్సిపల్ టీడీపీ కమీటి అధ్యక్షులుగా మల్లాది

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ కన్వినర్ అధ్యక్షతన మధిర అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు ముఖ్య అతిధి గుత్తా సీత్తయ్య పాల్గొన్న మధిర మున్సిపల్ టీడీపీ ప్రత్యేక సమావేశంలో మల్లాది హనుమంతరావు అధ్యక్షులుగా ఉపాధ్యక్షులుగా మేడా వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా సట్టు వెంకటేశ్వరులు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చేకూరి శేఖర బాబు రాష్ట్ర ఐటీడీపి మాజీ ప్రధాన కార్యదర్శి వేమురి సునీల్ కుమార్ మధిర రూరల్ మండల్ టీడీపీ బాధ్యులు మార్నీడు పుల్లారావు జిల్లా టీడీపీ మాజీ ఉపాధ్యక్షులు వంగాల రామకోటి రాష్ట్ర తెలుగుమహిళా నాయకురాలు మేడ్పెల్లి రాణి కోనేరు రాణి అంగడాల పార్వతి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. మధిర టౌన్ మున్సిపాలిటీ లోని 22 వార్డులటీడీపీ అధ్యక్ష కార్యదర్సులు మధిర మున్సిపల్ టౌన్ కమటీకి ఏకగ్రీవంగా వచ్చిన ప్రతిపాదనలను రాస్ర కమిటీ ఆమోదించన తదుపరి ప్రకటిస్తామని పరిశీలకులు గుత్తా సీతయ్య తెలియజేసారు. అత్యధిక సంఖ్యలో పాల్గొన్న నాయకులు కార్యకర్త

# భూ భారతి రెవెన్యూ సదస్సు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,మే 17:



ప్రజా పాలన ప్రగతి బాటలో భాగంగా చిలిపిచేడ్ మండల్ లో 'భూ భారతి' రెవెన్యూ సదస్సులో కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన రెవెన్యూ గృహ నిర్మాణం మరియు సమాచార శాఖ మంత్రివర్యులు గౌ" శ్రీ" పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ని శాలువాతో సన్మానించిన శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి.ప్రజా పాలన ప్రగతి బాటలో భాగంగా మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండల్ లో 'భూ భారతి' రెవెన్యూ సదస్సులో ముఖ్యఅతిథిగా విచ్చేసిన రెవెన్యూ గృహ నిర్మాణం మరియు సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , జిల్లా కలెక్టర్, జిల్లా ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సి, జిల్లా పోలీసు అధికారులు, తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, మెదక్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి , శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి.ఈ కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ తెలంగాణలో రైతు సంఘానికి ఎలాంటి భూ సమస్య ఉన్న కానీ ప్రజా ప్రభుత్వం నిర్వహించిన భూ భారతి పథకం తీరుతాయని ప్రజలకు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మండల్ పాక్స్ చైర్మన్ రాజు యాదవ్, కౌడిపల్లి మండల్ పాక్స్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పార్టీ అభిమానులు రైతులు పాల్గొనడం జరిగింది.

# రైతులు నచ్చిన మెచ్చిన చట్టం భూ భారత  రెవిన్యూ చట్టం.

## రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖామాత్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి

ప్రజాగొంతుక (మెదక్ జిల్లా ప్రతినిది మే 17)





మెదక్ జిల్లా చిలిపి చెడు మండలం శీలం పల్లి రైతు వేదిక వద్ద భూభారతి చట్టం సదస్సును నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి. ఎమ్మెల్సీ అంజిరెడ్డి, రాష్ట్ర పిసిరిస్ట్ చైర్మన్ మెట్టు సాయి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రెవెన్యూ మినిస్టర్ గా నేను మా స్వార్థం కోసం ఈ చట్టాన్ని చేయలేదు 18 రాష్ట్రాల్లో ఉన్న రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి అందులో ఉన్న ముఖ్యమైన అంశాలను తీసుకుని వేలాదిమంది అభిప్రాయాలను తీసుకొని  మీరు నచ్చిన మెచ్చిన చట్టమే భూభారతి చట్టం అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు..ఆనాడు ధరణి చట్టాన్ని తీసుకొచ్చారు కానీ సమస్యలు వస్తే దాన్ని పరిష్కరించే మార్గం చూపు లేదన్నారు దానికి కారణంగా భూములున్న ఆసాములు ఇబ్బంది పడ్డారని తెలిపారు. రైతుల భూ సమస్యలు గుర్తించే ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. మనిషికి ఆధార్ ఎలా ఉంటుందో అదే విధంగా భూదాన్ను కూడా ఈ చట్టంలో పెట్టడం జరిగిందన్నారు. ఎక్కువగా భూములకు బౌండరీ లేకపోవడం మ్యాప్ లేకపోవడం వల్ల భూ సమస్యలు తలెత్తాయన్నారు. భూభారతి చట్టంలో సర్వే చేసి మ్యాపులు ఇచ్చి పాస్ బుక్ లో అప్లోడ్ చేస్తే శాశ్వతంగా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆ సర్వే నంబర్ కి గాని ఆ ఖాతాకి గాని భవిష్యత్తులో ఎప్పుడు ఇబ్బందులు రావనిఈ సందర్భంగా తెలిపారు. రాబోయే రోజుల్లో రిజిస్ట్రేషన్ టైం లోనే భూములకు సర్వే మ్యాప్ రిజిస్ట్రేషన్ తో పాటు మీ పాస్ బుక్ లో కానీ మీ డాక్యుమెంట్ లో కానీ అప్లోడ్ చేసే కార్యక్రమాన్ని ఈ చట్టంలో ప్రవేశపెట్టనున్న అని తెలిపారు..భూభారతి చట్టంలో రైతులకు డాక్యుమెంట్ సాఫ్ట్ కాపీ తో పాటు హార్డ్ కాటు కూడా అందించి జమాబంది కార్యక్రమాన్ని కచ్చితంగా ఏర్పాటు చేస్తామన్నారు. శిల్పిచేడ్ మండలంలో ఉన్న 16 రెవెన్యూ గ్రామాల్లో 1000 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు వాటిని పరిష్కరించే విధంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. భూభారతి కోసం నాలుగు పైలెట్ మండలాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ మండలాల్లో వచ్చిన దరఖాస్తుల్లో సాదా బైనామ కాకుండా మిగతా అంశాలన్నిటిని జూన్ రెండు నాడు పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ప్రైవేటు ఫారెస్టు రెవెన్యూ దేవాలయాలకు సంబంధించిన కొన్ని భూతాగాదాలున్న మాట వాస్తవమని భూ సమస్యలు ఎక్కడైతే ఉన్నాయో అక్కడ ప్రత్యక్షంగా సర్వే చేసి శాశ్వతంగా ఆ భూ సమస్యలకు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజ్ కు సూచన చేశారు.ధరణిలో ఏ సమస్య వచ్చినా సివిల్ కోర్టుకు పోవాల్సి వచ్చేదని కానీ భూభారతిలో ఎమ్మార్వో ఆర్డీవో అడిషనల్ కలెక్టర్ సీసీఎల్ ఏ స్థాయిలో తప్పు జరిగితే ఆ స్థాయిలో అప్పిల్కు వెళ్లే అవకాశం ఈ చట్టంలో వెసులుబాటు కల్పించడం జరిగిందన్నారు అంతే కాకుండా ప్రత్యేకంగా ట్రిబ్యునల్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 నాడు ప్రతి రెవెన్యూ గ్రామానికి ఎమ్మార్వో స్థాయి అధికారులతో వారి టీం మీ గ్రామానికి వస్తుందని భూభారతికి చట్టానికి సంబంధించి రెండు రోజుల ముందే మీకు దరఖాస్తు ఫారాలు ఇస్తారని మీ సమస్యలు ఇచ్చేసి అధికారులకు ఇస్తే మీ సమస్యను మీ గ్రామంలోని పరిష్కరించే విధంగా చూడడం జరుగుతుందన్నారు. రైతులెవరు భూభారతి చట్టం గురించి అభద్రతకు గురికా వద్దన్నారు మీరు నచ్చిన మెచ్చిన చట్టమే భూభారతి చట్టం అన్నారు. పేదవాడికి మంచి కలిగించే ఉద్దేశం కొద్దీ ఈ చట్టాన్ని సవరించే అవకాశం కూడా కల్పించడం జరిగింది అన్నారు. భూభారతి చట్టాన్ని అమలు చేసే దాంట్లో అధికారులు నిర్లక్ష్యం వహించిన స్వార్థపూరితమైన ఆలోచనతో ఎవరైనా రైతులను ఇబ్బంది పెట్టినట్లు తెలిస్తే ఈ చట్టంలో ప్రొహిబిషన్ ఏర్పాటు చేశామని అలాంటి అధికారుల మీద కఠిన చర్యలు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉంటాయని మంత్రి అధికారులను హెచ్చరించారు. అధికారులు మానవతా దృక్పథంతో ఉండాలని సూచించారు. ఇందులో ఏ రాజకీయ పార్టీ ముఖ్యం కాదు అన్నారు. రాష్ట్రంలో 32 మండలాలు భూభారత్ చట్టం తీసుకొచ్చామని జూన్ రెండు నాడు దాని ఫలితాలు ప్రజలకు అందుతాయి అన్నారు. ఆగస్టు 15 నాటికి భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలన్నిటినీ పరిష్కరించాలన్నది ఈ చట్టం ముఖ్య ఉద్దేశం అన్నారు..ఈరోజు సాయంత్రం వరకు రాష్ట్రంలో సుమారు 6000 మంది లైసెన్స్ సర్వేయర్లను భూభారతి చట్టం కోసం నియమించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. జూన్ రెండో తారీఖు నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ట్రైని సర్వేయర్లని నియమిస్తామని మంత్రి స్పష్టం చేశారు.. ప్రతి మండలము యూనిట్ చేసి సర్వేలను ప్రజలకు అందుబాటులో ఉంచే విధంగా చూస్తామన్నారు ఇప్పటివరకు ప్రభుత్వం తరపున 256 మంది సర్వేయర్లు ఉన్నారని మరో వెయ్యి మంది సర్వేయర్లు ఉండే విధంగా కార్యక్రమం చేపడతామన్నారు. ఆనాటి ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా 10,956 వీఆర్వో వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేశారని గుర్తు చేశారు దాని వలన గ్రామీణ ప్రాంతాల్లో మారుమూల ప్రాంతాల్లో నివసించే భూములు ఉన్న రైతులు రెవెన్యూ అధికారులు ఇబ్బంది గురయ్యారు అన్నారు. ప్రజల కోరిక మేరకు జూన్ రెండో తారీఖున 10,956 రెవెన్యూ అధికారులను నియమించడం జరుగుతుందన్నారు. పేదవాళ్లలో బహు పేదవారికి ఇల్లు నిర్మించాలన్న దృఢ సంకల్పంతో రాష్ట్రంలో మొదటి విడతగా నాలుగున్నర లక్షల ఇండ్లు ఇస్తున్నామని అందులో భాగంగా నియోజకవర్గానికి 3500 చొప్పున ఇల్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టి వివిధ స్థాయిలో ఆగిపోయిన వాటిని ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని అధికారులను  ఆదేశించారు అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇల్లు వస్తాయని ఆ శాఖ మంత్రిగా చెబుతున్నానని ఆయనస్పష్టం చేశారు.. ఈ సందర్భంగా మెదక్ పార్లమెంట్ సభ్యులు  రఘునందన్ రావు మాట్లాడుతూ.. అందరికీ మెతుకు పెట్టిన జిల్లా మెదక్ జిల్లా అని కొనియాడారు కానీ మెదక్ మాత్రం ఇప్పటికీ  వెనుకబడే ఉందన్నారు. గత ప్రభుత్వం ధరణి తీసుకొచ్చి రైతులను గోస పెట్టిందని అలా ఈ ప్రభుత్వం ఉండకూడదని ఎంపీ రఘునందన్ రావు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు.రెవిన్యూ పరంగా ఉమ్మడి మెదక్ జిల్లాను విభజించారని. మెదక్ సిద్దిపేట సంగారెడ్డి జిల్లాలో కొత్తగా ఏర్పడిన మండలాల్లో ఎమ్మార్వో ఎంపీడీవో పోలీస్ స్టేషన్ కార్యాలయం లేవని వాటికి ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ కింద నిధులు మంజూరు చేయాలని కోరారు. మూడు జిల్లాల కలెక్టర్లతో సమీక్షించి ప్రభుత్వ కార్యాలయం నిర్మించేలా కృషి చేయాలి అన్నారు.ఆధార్ కార్డు ఇచ్చినట్లే రైతులకు భూభారతి చట్టంలో భూధాన్ కార్డు ఇవ్వాలని ఆలోచన మంచి పరిణామం అన్నారు.గౌతాపూర్ గ్రామంలో 10 సంవత్సరాల నుంచి రైతులకు పట్టా పాస్ బుక్కు లేక వారు పండించిన ధాన్యాన్ని కూడా వారూ అమ్ముకునే పరిస్థితిలో లేదన్నారు వారంతా గిరిజన బిడ్డలేనని వారికి పాస్ బుక్ లు ఇప్పించి వారి సమస్యను పరిష్కరించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని. ఇదే విషయాన్ని నరసాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కూడా మంత్రి దృష్టికి తీసుకురాగా దానికి మంత్రి స్పందిస్తూ గౌతాపూర్ రైతుల సమస్యను త్వరలోనే పరిష్కరించి పట్టా పాస్ బుక్కులు ఇంటికి వచ్చే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా రైతులకు హామీ ఇచ్చారు.. చిన్న చిన్న విషయాలకు రైతులు కోర్టులకు వెళ్తున్నారని దానివలన కోర్టులపై భారం పడుతుందని  ఇప్పటికే దేశంలో 5 కోట్ల కేసులు సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉన్నాయని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు.  ఈ సందర్భంగా సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. భూభారతి చట్టంలో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద నా నియోజకవర్గంలో నా మండలాన్ని ఎంపిక చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. చాలా సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం అవుతాయని భావిస్తున్నాన్నారు.గతంలో ధరణిలో చాలా సమస్యలు పరిష్కారం అయ్యాయని తెలిపారు సాదా బైనామా కింద దరఖాస్తులు పెట్టుకున్న వారికి కూడా భూభారతిలో అవకాశం ఇవ్వాలని ఆమె కోరారు భూమి తక్కువగా ఉంది రైతులు ఎక్కువమంది ఉన్నారని అలాంటి వాటిని పరిష్కరించాలన్నారు.మెదక్ జిల్లాలో అటవీ ప్రాంతం ఎక్కువగా ఉంది కాబట్టి రెవెన్యూ ఫారెస్టు సంబంధించిన భూతాగాదాలను పరిష్కరించాలన్నారు అలా శివంపేట మండలం నవ పేటకు సంబంధించి గ్రామం మొత్తం 1400 ఎకరాలు రెవెన్యూ ఫారెస్ట్ వల్ల ఒక్కరికి కూడా పట్టా సర్టిఫికెట్ ఇవ్వలేదు అన్నారు దాని స్పెషల్ కేసు కింద తీసుకొని ఆ సమస్యను పరిష్కరించాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కొంగోడు, రత్నాపూర్ గ్రామాలకు సంబంధించి పరంపోగు భూములను పరిష్కరించాలని ఆమె మంత్రి దృష్టికి తీసుకెళ్లారు..సిల్క్ సైడ్ మండలం కొత్తగా ఏర్పాటు అయిందని ఎంపీడీవో ఎంఆర్ఓ కార్యాలయం లేదని వాటికి నూతన భవనాలు మంజూరు చేయాలని కోరారు. అలాగే నర్సాపూర్ %శ్రీశీ% ఆర్డీవో కార్యాలయం ఎన్ఆర్ఈజీఎస్ భవనంలో నడుస్తుందని ఆడియో కార్యాలయం మంజూరు చేయాలని మంత్రిని కోరారు.. నర్సాపూర్ నియోజకవర్గంలో గతంలో నర్సాపూర్లో నిర్మించిన 500 హత్నూరలో 140  డబల్ బెడ్ రూమ్ ఇండ్లు చాలావరకు పెండింగ్లో ఉన్నాయని వాటికోసం నిధులు కేటాయించాలని మంత్రిని కోరారు..పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు.. అంతారం గ్రామాన్ని కౌడిపల్లి రెవెన్యూలో కలపాలని ఆమె కోరారు.. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రెవెన్యూ వివాదరహిత మండలం గా చిలిపిచేడు మండలాన్ని తీర్చిదిద్దాం... అని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మినిస్టర్ సూచన ప్రకారం ప్రతి మండల హెడ్ క్వార్టర్ లో  14 నాడు భూభారతి చట్టం ప్రజలకు రైతులకు అంకితం ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రి వర్యుల ఆదేశానుసారం ప్రతి మండలంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు పాత ధరణి పోర్టల్ ఉన్న ఇబ్బందులను సరి చేసే విధంగా కొత్త భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారన్నారు.మండలంలో16 రెవెన్యూ గ్రామాలను తాసిల్దార్ నేతృత్వంలోని బృందం తో పర్యటించి దరఖాస్తులు తీసుకున్నాం.. అని వివరించారు.ఈ రెవెన్యూ సదస్సులో సుమారుగా 1000 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.జూన్ రెండు నుంచి ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహిస్తాం.. అని అన్నారు.అనంతరం చిలిపి చెడు మండలంలో ఉన్న ఐదు మంది రైతులకు ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ప్రొసీడింగ్స్ ను మంత్రి అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి. మెదక్ ఆర్డిఓ రమాదేవి నరసాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి. నర్సాపూర్ తాసిల్దార్లు శ్రీనివాస్, ఆంజనేయులు సహదేవ్ ఆర్ఐ లు శ్రీహరి, సునీల్ సింగ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో గ్రామపంచాయతీ కార్మికుడు మృతి...

ప్రగడ సానుభూతి తెలిపిన బిఆర్ఎస్ నాయకులు కేసర సంకీర్త్ రెడ్డి..

తిరుమలాయపాలెం ప్రజా గొంతుక న్యూస్.



మండల పరిధిలో హస్నాబాద్ గ్రామనికి చెందినా మాగి జాలి ( 55). అనే గ్రామపంచాయతీ లో పరిశుద్య కార్మికుడిగా పనిచేస్తున్నాడు. శనివారం గ్రామపంచాయతీ సంబంధించిన పనిలో నిమగ్నమై తిరిగి మధ్యాహ్నం సమయంలో భోజనానికి స్వగృహానికి వెళ్లి భోజనం చేసిన అనంతరం కాసేపు  ఇంట్లో సేద తీరగ.కొద్దీ సేపటికి  గుండె దగ్గర నొప్పి వస్తుందని అతని భార్యకి చెప్పాడు. హుటా హుటిన. ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో తీవ్ర గుండె నొప్పి రావడం తో మార్గమధ్యంలో. తుది శ్వాస విడిచాడు..ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు కీసర సంకీర్తన రెడ్డి స్పందించరుఅకస్మాకంగా గ్రామ పంచాయతీ కార్మికుడు మృతి చెందడం బాధాకరమని సందర్భంగా ఆయన కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలిపారు.

# 27 వ వార్డ్ లో ప్రమాదకర రోడ్డు కల్వర్టు పొంచిఉన్న ప్రమాదం

కల్వర్టు సమస్యను అధికారులు పరిష్కరించాలి  ప్రమాదం జరిగితే అధికారులే బాధ్యత వహించాలి

ఆమ్ ఆద్మీ పార్టీ  జిల్లా అధ్యక్షులు ఇందారపు రాజమల్లయ్య   ప్రజా గొంతుక న్యూస్,(మే17) సూర్యాపేట:



ఎన్. టీ. ఆర్. పార్క్ నుంచి ఎస్. పి. ఆఫీస్ కు వెళ్లే రోడ్డులో ఎస్.వి. ఇంజనీరింగ్ కళాశాల కుమెయిన్ గేటుకు 20 మీటర్ల దూరంలో పిల్లలమర్రి చెర్వునుంచి అలుగు వచ్చే కాలువపై కట్టిన రోడ్డు కలవర్ట్ ప్రమాదకరంగా ఉందని ఆమ్ ఆద్మీ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఇందారపు రాజమల్లయ్య అన్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ ఎన్. టీ. ఆర్. పార్క్ నుండి ఎస్. పి. ఆఫీస్ కు వెళ్లే రోడ్డు ఈ మధ్యనే వేశారు. రోడ్డు కలువర్ట్ నిర్మించకుండా, కొత్త రోడ్డు వేయడం  వలన ఉపయోగం ఏమిటని ఆయన అన్నారు. రోడ్డు కల్వర్ట్ పావు బాగము క్రుంగి కూలినదని రోడ్డు ఇరుకై పోయిదని, కల్వర్ట్ కు సైడ్ వాల్  మొరికూడా లేదని, ఈ రోడ్డు పై ప్రయాణించే వారికి ఏక్షణం లోనైనా పమాదాలు జరగ వచ్చునని, వెంటనే ప్రమాద నివారణకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు.కల్వర్ట్ నిర్మాణ పనులు చేపట్టాలని అయన అధికారులకు  విజ్ఞప్తి చేశారు.ఈ రోడ్డు పై నడిచి వెళ్లే విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు కల్వర్ట్ పావుభాగం కూలిపోవడం వలన సైడ్ వాల్ మోరి లేక పోవడం వలన ఏమాత్రం ఏమరుపాటుతో సైడ్ కు వెళ్లినా పది ఫీట్ల ఎత్తునుంచి కాలువలో పడిపోయే అవకాశాలున్నాయని అన్నారు. అధికారులు చొరవచూపి సమస్యను పరిష్కరించాలని కోరారు.

# యంసిపిఐ(యు) లో భిన్నాభిప్రాయాలు దిద్దుబాటు

ఐక్యత దిశగా రాజస్తాన్ సమావేశం తీర్మానం ఎం సి పి ఐ యు కేంద్ర కమిటీ సభ్యులు వరికుప్పల వెంకన్న

ప్రజా గొంతుక న్యూస్,(మే17) సూర్యాపేట:




యంసిపిఐ(యు) లో భిన్నాభిప్రాయాలు దిద్దుబాటు ఐక్యత దిశగా రాజస్తాన్ సమావేశం తీర్మానం జరిగిందని ఎం సిపిఐ యు కేంద్ర కమిటీ సభ్యులు వరికుప్పల వెంకన్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఆరు సంవత్సరాలుగా పార్టీ లో నెలకొన్న భిన్నాభిప్రాయాలు చర్చలు తరువాత 2025 మే 2 వ తేదీన రాజస్థాన్ రాష్ట్రం జోద్ పూర్ లో కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్, కామ్రేడ్ కుల్దీప్ సింగ్ ల అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్, కామ్రేడ్ కుల్దీప్ సింగ్, కామ్రేడ్ గోపి కిషన్, కామ్రేడ్ ప్రేమ్ సింగ్ భంగ్, కామ్రేడ్ కిరణ్ జిత్ సింగ్ షేఖాన్, కామ్రేడ్ అనుభవ్ దాస్ శాస్త్రీ, కామ్రేడ్ రాంపాల్ షైనీ, కామ్రేడ్ మహేందర్ నేహా గార్లు ఈ సమావేశం లో పాల్గొన్నారు. పార్టీ లో తల ఎత్తున వివిధ భిన్నాభిప్రాయాల పై లోతుగా చర్చించి పార్టీ కార్యక్రమం,2006 లో యూనిటి చండీగఢ్ మహాసభ కార్యక్రమం వెలుగు లో నిర్మాణం పై చర్చ జరిగింది. చర్చల అనంతరం భిన్నాభిప్రాయాలు ఉన్నంత మాత్రాన పార్టీలో దూరంగా దూరంగా , ఉండటం కానీ ఇతర పేర్లతో పార్టీ నిర్మాణం నకు నష్టం చేసుకోవడం,దేశం లో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల్లో వేరు, వేరు గా ఉండటం సహేతుకమైన విధానం కాదని త్వరలో జాతీయ స్థాయిలో సమావేశం నిర్వహించి ఏక నిర్మాణం నకు చర్యలు తీసుకోవాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించిందని పేర్కొన్నారు

# కల్తీ లేని విత్తనాలు నాణ్యమైన విత్తనాలు రైతులకు ఇవ్వాలి

ప్రజా గొంతుక న్యూస్ ( జమ్మికుంట ప్రతినిధి) రాజు యాదవ్



రైతులకు నాణ్యమైన పత్తి విత్తనాలు అందుబాటులో ఉంచాలి. తెలంగాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో కన్వీనర్ చెల్పూరి రాము. శనివారం రోజున జమ్మికుంటలో మాట్లాడుతూ ఈసారి రుతుపవనాలు ముందే వస్తుండటంతో రాష్ట్రంలోనూ ఓనలు ముందుగానే కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ చేసిన సూచనలను ఆసరాగా చేసుకుని. రాష్ట్రంలో నకిలీ కంపెనీలు డబ్బు సంపాదన ధ్యేయంగా కల్తీ విత్తనాలు తయారు చేస్తూ రైతుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న అన్నారు. కల్తీ విత్తనాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వికారాబాద్ జిల్లా కొండగల్ మండలం అంగడి రాయచూరులో శుక్రవారం రోజున సుమారు 40 లక్షల విలువైన 20 కింటాల నకిలీ పత్తి విత్తనాలను పోలీసులు సాధనం చేసుకున్నారు అని అన్నారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల వారీగా వ్యవసాయశాఖ, పోలీస్, మరియు టాస్క్ ఫోర్స్, అధికారులు దాడులు నిర్వహించాలని. రైతులకు నష్టం కలిగించే నకిలీ విత్తనాలు, ఎరువులు, క్రయ విక్రయాలు చేసే వ్యాపారుల పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మరియు వ్యవసాయ శాఖ అధికారులు, జిల్లాల వారీగా వానకాలం సాగు విస్తీర్ణానికి రైతులకు సరిపడ నాణ్యమైన పత్తి విత్తనాలు, ఎరువులు, అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ నీ తెలంగాణ పత్తి రైతుల సంఘం డిమాండ్ చేస్తుంది అన్నారు.

# .మాదక ద్రవ్యాల నియంత్రణలో 138 దేశాలతో పోటీ.

ప్రజా గొంతుకా డ్రెస్(17 మే):



తెలంగాణ పోలీసు ప్రపంచంలోనే నంబర్ వన్ స్థానాన్ని సాధించడం గర్వకారణంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. 'ఎక్సలెన్స్ ఇన్ యాంటీ నార్కొటిక్స్' కేటగిరీలో మొదటి బహుమతిని అందుకున్న సందర్భంగా హైదరాబాద్ సిటీ పోలీస్ మిషనర్ సీవీ ఆనంద్ ముఖ్యమంత్రి ని మర్యాద పూర్వకంగా కలిశారు. దుబాయ్‌లో జరిగిన అంతర్జాతీయ పోలీస్ సమ్మిట్‌లో హైదరాబాద్ సీపీ ఈ బహుమతి అందుకున్నాను. ఈ సందర్భంగా కమిషనర్ ని ముఖ్యమంత్రి అభినందించారు.



# వివాహానికి ఆర్థిక సహాయం అందజేత.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, మే 17:

మెదక్ జిల్లా. శివంపేట మండలం, దొంతి గ్రామానికి చెందిన బేగంపేట బాలయ్య మల్లమ్మ దంపతుల కూతురు వివాహానికి ప్రముఖ సేవకుడు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా 5,000 వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లక్ష్మి కుమార్,మాజీ ఉప సర్పంచ్ సత్యనారాయణ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నిరుడి బాబు,జెసిబి పిట్ల సత్యనారాయణ,సాకలి దశరథ,నల్ల రాములు,కోదాస్ స్వామి,గౌస్,పాషా, జగని చంద్రం, కంచుగారి శ్యామ్,కోదాస్ మహేందర్,ముద్దుల బిక్షపతి, పాల్గొన్నారు. అలాగే బాలయ్య కుటుంబ సభ్యులు మహేష్ గుప్తకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులుగా రామిల్ల శ్రీనివాస్

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్



రామకృష్ణాపూర్ పట్టణంలో శనివారం క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ 259/19 నూతన అధ్యక్షులుగా రామిళ్ళ శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు మీడియాకు తెలియజేశారు. ఇటీవల జరిగిన కొన్ని పరిణామాల వల్ల గతం లోని అధ్యక్షుడిని తొలగించిన విషయం దృష్ట్యా నూతన అధ్యక్షుడిగా నియమించుకున్నామని ఈ సందర్భంగా తెలియజేసినారు . ఈ మేరకు స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ కుల సంఘాలు, ప్రభుత్వ అధికారులు, పట్టణ ప్రజలు సహకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పరికిపండ్ల రాజు, ఉపాధ్యక్షులు తూముల భవిష్యత్ ప్రచార కార్యదర్శి రామిడి సాయిసృజన్, సంయుక్త కార్యదర్శి పోలుదాసరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అధ్వర్యంలో ఘనంగా రవి కుమార్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు.

శేరిలింగంపల్లి ప్రతినిది, మే 17 (ప్రజా గొంతుక) :




బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేరిలింగంపల్లి ఇంచార్జి రవి కుమార్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా శనివారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ నగర్ లోని కార్పొరేటర్ కార్యాలయం వద్ద బీజేపీ పార్టీ ప్రజా ప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, రవి కుమార్ యాదవ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ గచ్చిబౌలి డివిజన్ బీజేపీ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ రవి కుమార్ యాదవ్ రాష్ట్ర రాజకీయాల్లో ఒక స్పష్టమైన దిశా నిర్దేశకులుగా ఎదుగుతున్నారు. ప్రజల సమస్యల పట్ల ఆయనకు ఉన్న చిత్తశుద్ధి, పార్టీ అభివృద్ధిపట్ల ఆయన చూపించే నిబద్ధత ఈ తరం నాయకులకు ఆదర్శంగా నిలుస్తుంది. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత స్థానాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అని పేర్కొన్నారు. అలాగే పలువురు నేతలు కూడా రవి కుమార్ యాదవ్ నాయకత్వ లక్షణాలను కొనియాడుతూ, ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలపడుతుందని అభిప్రాయపడ్డారు. రవి కుమార్ యాదవ్ గారు ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరేన్నో జరుపుకోవాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాలు, సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, యువకులు, అభిమానులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రతి పథకం ప్రజలకు చేరేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలి :

శేరిలింగంపల్లి ప్రతినిధి మే, 17 (ప్రజాగొంతుక) : తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో గౌరవ ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి మంత్రుల ఆధ్వర్యంలో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని డీసీసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, చైర్మన్ చల్లా నర్సింహ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రతి ఒక్క కార్యక్రమం, పథకం ప్రజలకు చేరేలా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం ప్రతిఒక్కరి బాధ్యతగా ముందుకు సాగాలని స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రతి ఒక్క కార్యకర్తకి అండగా నిలుస్తామని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్. శనివారం సాయంత్రం మదీనాగూడ కిన్నెర గ్రాండ్ హోటల్ నందు టీపీసీసీ ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహా రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, నేతృత్వంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయాలి : ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, మే 17 (ప్రజాగొంతుక) : మియాపూర్ పరిధిలోని గాయత్రి ఎన్ క్లేవ్ కాలనీ నుండి బొల్లారం మెయిన్ రోడ్డు వరకు రూ 1 కోటి 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపడుతున్న వరద నీటి కాల్వ నిర్మాణ పనులను పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ శనివారం కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని వరద నీటి కాల్వ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రతికాలనీలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నాం అని, సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు డీఈ దుర్గా ప్రసాద్ వర్క్ ఇన్స్పెక్టర్ నవీన్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మర్రపు గంగాధర్ రావు, తిరుపతి, శ్రీనివాస్ చౌదరి, నరేష్ నాయక్, శివ ముదిరాజు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అచ్చుమ్మ, అవ్వకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి.

శాంతినగర్ వాసులు. ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా.

అప్పన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నఅచ్చమ్మఅవ్వవడ్డేపల్లిమున్సిపాలిటీపరిధిలోనిచాకలి ఐలమ్మ విగ్రహంసర్కిల్, కనకదుర్గవైన్,షాప్,ఫక్కనగలగుడిసె,దగ్గరఏలాంటిఆదరణలేకుండాజీవిస్తున్న,అచ్చమ్మపరిస్థితిచాలాధీనంగామారింది.ప్రస్తుతంఆగుడిసె పై ఉన్న జమ్ము అంతా గాలికి ఎగిరి పోయింది. గతకొన్నిరోజులుగావాతావరణంలోమార్పువచ్చింది.రాత్రిపూటఉరుములు,మెరుపులువస్తున్నాయి.దానికి తోడు వర్షం కూడాపడుతుంది. దీనివల్లతానుతలదాచుకునే పరిస్థితి లేకుండా పోయింది. గతంలో కొద్దీ మందిమానవతావాదులుతమకుతోచినవిధంగాఅచ్చమ్మకుసహాయం చేసి,చేయూతఇచ్చారు. ప్రస్తుతంఎవరైనామానవతావాదులుతానుఉంటున్న గుడిసెపై భాగంకు ఏదైనా,తాటిఫారంకప్పితేబాగుంటుందని,తనకు రక్షణ ఉంటుందని, రాబోవురోజుల్లోవిస్తారంగావర్షాలుపడితేఎక్కువ ఇబ్బంది పడుతానని అచ్చమ్మ అవ్వ ఆవేదన వ్యక్తం చేస్తుంది.ఎవరైనామానవతావాదులుతనగూడుకు (గుడిసెకు)రక్షణకల్పించాలనిఅచ్చమ్మఅవ్వవేడుకుంటున్నది.విశాల హృదయం ఉన్నవారు స్పందిస్తే బాగుంటుంద నీ,ప్రజలు మీడియాతో వాపోయారు.



# శ్రీ భూ నీళా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 17 (ప్రజాగొంతుక) : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని టీఎన్జీవో కాలనీలో గల శ్రీ భూ నీళా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గాంధీ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవ మహోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కృపా కటాక్షాలతో ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండలని, ఉండాలని కోరుకున్నాన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మంత్రి ప్రగడ సత్యనారాయణ, టీఎన్జీవో కాలనీ వాసులు సుధాకర్, కారెం రవీందర్ రెడ్డి, విఠల్, కృష్ణ రెడ్డి, హన్మ నాయక్, కృష్ణ మోహన్, సంజీవయ్య భక్తులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# ఆల్ ఇండియా స్థాయిలో "అశ్రిత"కు ప్రతిష్టాత్మక అవార్డు

దేశవ్యాప్తంగా 260 స్వచ్ఛంద సంస్థల మధ్య ఉత్తమ ఎన్జీఓగా ఎంపిక
చిన్నారుల హక్కుల కోసం అంకిత సేవలతో 'అశ్రిత'కు జాతీయ స్థాయి గౌరవం
హైదరాబాద్, మే 17 (ప్రజా గొంతుక, ప్రతినిధి,ఆర్ ఆర్.గౌడ్):

చిన్నారుల హక్కుల పరిరక్షణ కోసం విశిష్ట సేవలు అందిస్తున్న 'అశ్రిత %-% యాక్సెస్ టు జస్టిస్: జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్' సంస్థకు జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక అవార్డు లభించింది. దేశంలోని 260కి పైగా స్వచ్ఛంద సంస్థల మధ్య నిర్వహించిన సమీక్షలో అశ్రిత ఉత్తమ ఎన్జీఓగా ఎంపికై ఆల్ ఇండియా అవార్డును అందుకుంది.ఈ సందర్భంగా అశ్రిత డైరెక్టర్ నాగరాజు మాట్లాడుతూ..ఇది మా సంస్థకు గర్వకారణమైన ఘనత. మా టీమ్‌లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరుచైల్డ్ కౌన్సిలర్లు, లీగల్ అడ్వకేట్స్, ఫీల్డ్ కోఆర్డినేటర్లు, కమ్యూనిటీ వర్కర్లు,అందరూ చిన్నారుల సంక్షేమం కోసం నిరంతర శ్రమిస్తున్నారు. మేము బాల కార్మికులు, అనాథలు, లైంగికంగా బాధపడిన పిల్లలు, శోషితులైన చిన్నారులకు న్యాయ సహాయం అందిస్తున్నాం. మా పని ఫలితంగా ఎంతోమంది పిల్లల జీవితాల్లో వెలుగు వచ్చింది. ఈ అవార్డు మా బాధ్యతను మరింత పెంచింది. భవిష్యత్తులో మరిన్ని పిల్లలకు న్యాయం అందించేందుకు మేము కట్టుబడినవాళ్ళం," అని పేర్కొన్నారు.అశ్రిత అందిస్తున్న సేవలు చిన్నారుల హక్కుల పరిరక్షణలో దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ అవార్డుతో సంస్థపై నమ్మకం మరింత పెరిగిందని, ఇది కొత్త కార్యాచరణలకు బలం కలిగిస్తుందని వారి వర్కర్లు తెలిపారు.




# ఉపాధి హామీ కూలీలకు దొరికిన పురాతన విగ్రహాలు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో రామసముద్రం చెరువు ప్రక్కన కోలేటి నాగేశ్వరరావు చేనులో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు దగ్గర పురాతన పాలరాతి బుద్ధ విగ్రహం దొరికినది.ఈ విగ్రహం కుడి చేతిని విరగకొట్టినట్లు ఉన్నది దానితోపాటు మరొక విగ్రహ శకలం దొరికినది దానిని పరిశీలిస్తే ఒక పెద్ద పాలరాతి విగ్రహం కి చెందిన ఒక ముక్కగా ఉన్నది దానిపై బుద్ధుడి విగ్రహ మాదిరిగానే నగిసి చెక్కబడి ఉన్నది రామసముద్రం చెరువులో బౌద్ధ స్తూపానికి సంబంధించిన అనేక ఇటుకలు కుండలకు సంబంధించిన పెంకులు దొరుకుచున్నవి ఇవేకాక గతంలో బౌద్ధ బిక్షువులు నివసించినట్టుగా వారికి సంబంధించిన పూసలు రోళ్ళు గుండ్రటి రాళ్లు అదే విధంగా బౌద్ధ స్తూపం ఏర్పాటు చేసే బండలు అనేకం ఈ ప్రాంతంలో చెరువు మట్టి తోడుతున్నప్పుడు చేలల్లో అరకలు దున్నుతున్నప్పుడు బయటపడినవి వాటి గురించి తెలియనందున వాటిని ముక్కలు చేసి పారేయటం మట్టిలో కప్పివేయటం జరిగినది.పురావస్తు శాఖ వారు ఇక్కడ పరిశోధించి ఇక్కడ దొరుకుతున్న చారిత్రక విగ్రహాలను కుండలను పూసలను కట్టుబడి రాళ్ళను పరిశోధించి చరిత్రను నిక్షిప్తం చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.ూా





# శిల్పారామంలో అలరించిన నృత్య ప్రదర్శన

శేరిలింగంపల్లి ప్రతినిధి, 17 (ప్రజాగొంతుక) :

శిల్పారామం మాదాపూర్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం నాద ముద్ర స్కూల్ అఫ్ మ్యూజిక్ అండ్ డాన్స్ గురువు చైతన్య కుసుమ ప్రియా వారి శిష్య బృందం చే భారతనాట్యాన్ ప్రదర్శనలో గణేశా పంచరత్న, కౌతం, శృంగారలహరి , సప్త తాండవం, సూర్యాష్టకం, అర్ధనారీశ్వరాష్టకం, తిల్లాన, మంగళం అంశాలను రీతూపర్ణ, లాశ్రీత సాయి, హరిణి, అనన్య, తరిని, నిహారిక, మానస, శ్రీలత, డాక్టర్ ఆనంద్ మీనన్, రమ్య ప్రదీప్ లు ప్రదర్శించి మెప్పించారు. డాక్టర్ శ్రిష్టి బుధోరి భరతనాట్య ప్రదర్శనలో దశావతరం, తిల్లాన, విషమ కారణాన, జగదోదరణ అంశాలను ప్రదర్శించి మెప్పించారు. అదేవిధంగా గత పదిహేను రోజుల నుండి శిల్పారామం మాదాపూర్ లో నిర్వహిస్తున్న సమ్మర్ ఆర్ట్ క్యాంపు శనివారంతో ముగిసింది. పిల్లలు పెద్దవాళ్లు అందరు ఇప్పటివరకు నేర్చుకున్నవి అన్ని ప్రదర్శించారు. స్పెషల్ ఆఫీసర్ శిల్పారామం శ్రీ జి. కిషన్ రావు విచ్చేసి పాల్గొన్నవారినందరిని అభినందించి ప్రశంస పాత్రలను ఇచ్చి సత్కరించారు.



# క్రీడలు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయి

బొంపల్లి గ్రామస్తులు ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ పరిధిలోని, క్రీడలు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించడమే కాకుండా మనిషికి, మనిషికి మధ్య ప్రేమానురాగాలను పెంచుతాయని బొంపల్లి గ్రామస్తులు అన్నారు. శనివారం దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో గత 20 రోజులుగా జరుగుతున్న బిపిఎల్ క్రికెట్ లీగ్ టి20 టోర్నమెంట్ నేటి(శనివారం)తో ముగిసింది. ఈ మేరకు గెలిచిన జట్లకు గ్రామస్తులు మెమోంటోలు,నగదు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,బిపిఎల్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ లో మొత్తం ఆరు టీంలు పాల్గొనగా ప్రతి రోజు రెండు టీంలు నిర్వాహకులు నిర్వహించారు. అందులో శనివారం ఫైనల్ మ్యాచ్ జరుగగా, బిపిఎల్ రైజర్స్ టీమ్ మొదటి విజేతగా నిలువగా, రెండవ విజేతగా బొంపల్లి వారియర్స్ విజయం సాధించింది.దీంతో మొదటి విజేతకు రూ.10 వేలను గ్రామనికి చెందిన ఆర్.అంతిరెడ్డి నగదు బహుమతి అందించగా, రెండవ టీంకు గ్రామానికి చెందిన గుడిసె రాములు ముదిరాజ్ రూ.5 వేల నగదు బహుమతి అందించారు. అలాగే క్రీడాకారులకు రూ.15 వేలతో మోమేంటోలను గ్రామానికి చెందిన బోయిని చంద్రశేఖర్ ముదిరాజ్ అందించారు. ఫైనల్ లో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో రావడంతో నిర్వాహకులు గ్రామ మాజీ ఎంపిటిసి రాములు, కానిస్టేబుల్ సురేష్ సహకారంతో అన్నదానం చేశారు.ప్రతి టీంలో క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి, క్రీడల్లో తమ ప్రతిభను కనబరచారన్నారు. స్నేహపూర్వకంగా క్రీడలను ఆడుకోవాలి తప్ప గెలిచిన వారు ఓడిన వారిని హేళన చేయకుడదన్నారు. క్రీడా స్ఫూర్తితో మెలిగి ఇతర గ్రామస్తులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఇరవై రోజులుగా సజావుగా నిర్వహించిన నిర్వాహకులను వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, క్రిడాభిమానులు, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.





# ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తన ఉనికిని కాపాడుకోవడం కోసమే మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ఆరోపించారు. చౌటుప్పల్ మున్సిపల్ పరిధి లక్కారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ ప్రజా విశ్వాసం కోల్పోయిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని విమర్శించే హక్కు లేదన్నారు. గతాన్ని గుర్తు తెచ్చుకోవాలని కూసుకుంట్లకు హితవు పలికారు. దశాబ్ద కాలంగా చేసిన అక్రమాలు, దుర్మార్గాలు మరిచిపోయి, సత్య హరిశ్చంద్రునిలా మాట్లాడుతున్నాడని దుయ్యబట్టారు. పరిశ్రమల నుంచి రాజగోపాల్ రెడ్డి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించడం సరైనది కాదన్నారు. ఆరోపణలు నిరూపిస్తే దేనికైనా సిద్ధమని, మీరు సిద్ధమా అని సవాల్ విసిరారు. గత ప్రభుత్వంలో కాంట్రాక్టర్లు వదిలేసిన పిలాయిపల్లి, బునాదిగాని, ధర్మారెడ్డి పల్లి కాలువలను సొంత నిధులతో పూర్తి చేసిన వ్యక్తి రాజగోపాల్ రెడ్డి అన్నారు. చింతకుండూరు మాజీ ఉప సర్పంచ్ చంద్రయ్య పై దాడి చేసి చనిపోయాడని వెళ్లిపోయారని, బీఆర్ఎస్ నాయకులే దాడి వెనుక ఉండి చేస్తున్నారా అని ప్రశ్నించారు. లా అండ్ ఆర్డర్ చేతిలోకి తీసుకుంటే, దుర్వినియోగం అయితే ప్రజలు ఇబ్బందులకు గురవుతారన్నారు. గత నెలలో 13వ తేదీన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేశానని, ప్రమాణ స్వీకారం చేసినట్టు నుంచి అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేస్తున్నానని, హమాలీల కొరత ఉంటే వెంటనే పెంచామని, తూకాల్లో మోసాలు జరగకుండా చర్యలు తీసుకున్నామని, పట్టాలు తక్కువగా ఉంటే జాయింట్ కలెక్టర్ కు పట్టాలు కావాలని విన్నవించామని, 300పట్టాలు మంజూరయ్యాయన్నారు. రైతు నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చానని, రైతు కష్టాలు తనకు తెలుసన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ వెండి రాజు మాట్లాడుతూ ఊర చెరువు అభివృద్ధి కోసం దివీస్ పరిశ్రమ రూ.15కోట్లు ఇవ్వడానికి ముందుకు వచ్చిందని, సర్వే చేశారు కానీ వెనక్కి వెళ్లడానికి కారణం ఆరోపణ చేసిన వారికి తెలియాలన్నారు. నాగులకుంట సుందరీకరణకు రూ.1.20కోట్లు కేటాయిస్తామని దివిస్ పరిశ్రమ ముందుకు వచ్చిందని, కానీ నిధులు మాత్రం ఇవ్వలేదని, దివిస్ పరిశ్రమ ఎదుట ధర్నా చేస్తే తెలుస్తుందన్నారు. అమృత్ పథకం కేంద్రానికి సంబంధించినదని, కూసుకుంట్లకు అమృత్ నిధులకు సంబంధమేంటని ప్రశ్నించారు. మున్సిపాలిటీని నాలుగు భాగాలుగా చేసి అమృత్ పథకం నిధులతో పనులు చేయిస్తున్నామన్నారు. లకారం చెరువు నుంచి తంగడపల్లి చెరువుకు నీళ్లు మళ్లించే ప్రయత్నం చేస్తున్నామని, త్వరలోనే తుదిదశకు వచ్చే అవకాశం ఉందన్నారు.కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడేటప్పుడు ఒళ్ళు జాగ్రత్తగా పెట్టుకోవాలని కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్ ఆరోపించారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేసి మునుగోడుకు ఉప ఎన్నిక వచ్చే వరకు మునుగోడు అభివృద్ధి జరగలేదన్నారు. అప్పటి ప్రజా ప్రతినిధులు ప్రజలకు ముఖం చాటు వేసిన సమయంలో రాజగోపాల్ రెడ్డి రాజీనామా వారిని గట్టెక్కిచ్చిందన్నారు. మునుగోడు ప్రజల కాళ్ల వద్దకు ప్రభుత్వాన్ని తీసుకొచ్చాడన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఎక్కడలేని విధంగా మునుగోడులో విద్యుత్ లో వోల్టేజ్ లేకుండా పనులు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఏ ఎమ్మెల్యే చేయని విధంగా రాజగోపాల్ రెడ్డి స్థానిక ముఖ్యులను సిఎండి కార్యాలయానికి తీసుకెళ్లారన్నారు. విద్యుత్ లో మునుగోడును పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారన్నారు. అన్ని శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తూ, రివ్యూ చేస్తూ ఎప్పటికప్పుడు అభివృద్దే ధ్యేయంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పనిచేస్తున్నారన్నారు. మునుగోడులో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సొంత నిధులు రూ.1.20కోట్లతో ఇంద్ర భవనంలా నిర్మించారన్నారు. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తన హయాంలో ప్రజా ప్రతినిధులను ఏ విధంగా ఇబ్బందులకు గురి చేశారు, అక్రమంగా కేసులు పెట్టి ఎలా చిత్రహింసలకు గురిచేశారో అందరికీ తెలుసన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పుట్టకతోనే ధర్మం చేసే వ్యక్తి అని, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పుట్టుకతోనే దోచుకునే వ్యక్తి అని ఆరోపించారు. తనలా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం కాంగ్రెస్ మనుషులకు తెలియదని ఆరోపించారు. 2, 3రోజుల్లో పేపర్లతో సహా బయట పెడతామని, ప్రస్తుతం బీఆర్ఎస్ ఇంచార్జ్ ఉంటుందో, ఊడుతుందో, ఎమ్మెల్యే టికెట్ వస్తుందో, రాదో చూసుకోమని హితవు పలికారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పబ్బు శ్రీకాంత్ గౌడ్, ఎండి గౌస్ ఖాన్,మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాచకొండ భార్గవ్ ,మాజీ కౌన్సిలర్లు, బండమీద మల్లేశం,కొయ్యడ సైదులు, సందగాళ్ళ సతీష్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,కాంశెట్టి భాస్కర్, బాబా షరీఫ్,బోడిగే బాలకృష్ణ, బొబ్బిళ్ళ మురళి నాయకులు బక్క శ్రీనాథ్, మొగుదల రమేష్ గౌడ్, కంచరకుంట్ల రాంరెడ్డి, బొంగు జంగయ్య, ఎండి హనుమ్ భాయ్, అర్ధ వెంకటరెడ్డి,ఉదరి శ్రీనివాస్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## రంగురంగుల నీళ్లు చూపిస్తూ భారీ మోసాలు

వాటర్ ప్యూరిఫై మిషన్లో ప్రాబ్లమ్స్ వస్తే కస్టమర్లను పట్టించుకునే నాధుడే లేరు

ప్రజాగొంతుక,చౌడాపూర్:ప్రోడక్ట్ ఆల్కలైన్ వాటర్ పేరుతో వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా జోరుగా కొనసాగుతున్న్ కంపెనీ మోసాలు ఇంటింటి వస్తు వాటర్ గురించి చూపించి మనకు మాయ మాటలు చెప్పి మన దగ్గర 16 వేల రూపాయలు తీసుకుని వాటర్ ప్యూరిఫై మిషన్ మనకు ఇచ్చి,నువ్వు ఒక ఐదు మందిని కంపెనీకి పరిచయం చేస్తే ఒక్కొక్కరి దగ్గర 5000 రూపాయలు కమిషన్ వస్తది అలాగే కంటిన్యూ కంపెనీలో 16 వేల రూపాయలు పెట్టి ఇంకొంతమందిని కంపెనీకి పరిచయం చేస్తే నీకు ఎలక్ట్రిషన్ స్కూటీ,గోవా ట్రిప్,బ్యాంకాక్ ట్రిప్ అని ప్రజలకు మాయమాటలు చెప్పి వాటర్ ప్యూరిఫై మిషన్ ఇస్తే ఈ అన్ని ఆఫర్లు నీకే అని ప్రజలను మోసం చేస్తున్నారు.వాటర్ ప్యూరిఫై మిషన్లో ప్రాబ్లమ్స్ వస్తే కస్టమర్లను పట్టించుకునే నాధుడే లేరు.మోసపోతిమి కదా అని ఫోన్ చేసి అడిగితే కస్టమర్లను ఇబ్బందులకు గురి చేస్తూ ఫోన్ నంబర్లు బ్లాక్ చేస్తున్నారు.ఇప్పటికైనా ప్రజలారా ఇలాంటి చైన్ సిస్టంని నమ్మొద్దు మీకు ఒకవేళ అలాంటి ప్రోడక్ట్ కావాలంటే వారంటే గ్యారెంటీ సర్వీసింగ్ ఇచ్చే ప్రోడక్ట్ తెచ్చుకోండి.మన ఇంటికి వచ్చి మోసం చేసే వాళ్ళ దగ్గర మోసపోకండి ఇలాంటి వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి అంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




## ఈనెల 22న జరిగే హిందూ ఏక్తా యాత్ర విజయవంతం చేయాలి

ప్రజా గొంతుక/మల్యాల బిజెపి మల్యాల మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో మల్యాల మండల కేంద్రంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ కుమార్ గత 15 సంవత్సరాలుగా ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని హిందూ ఏక్తాయాత్రను కరీంనగర్ లో నిర్వహిస్తున్నారు. హిందూ బంధువులు అందరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ బిజెపి నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు, నేరెళ్ల శ్రవణ్ కుమార్, మాజీ ఎంపీటీసీలు, సంగని రవి, కొల్లూరు గంగాధర్, రాజయ్య, రాచర్ల రమేష్, రాజు, నులుగొండ సురేష్, పిల్లి రాజశేఖర్, బూత్ కమిటీ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.